నవంబరు నెల వారికి
వెలువడింది!
సాంఘిక, విజ్ఞాన, సారస్వత విషయములపై
రచనలతో కథలతో విమర్శలతో వెలువడు
మానపత్రిక.
మీరు తప్పక చదవండి!

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 316

శనివారం 9-11-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు



దక్షిణవియత్నాంప్రభుత్వానికిబ్రిటన్ అమెరికాలగుర్తింపు



పరస్పర శ్రేయస్సుదృష్ట్యా సంబంధాల అభివృద్ధి: వాషింగ్టన్ ఆకాంక్ష

పాతబిప్పుండాలన. పూర్తిగా పాటించదలచినట్లు ఢిల్లీకి సైగాన్ లేఖ

లండన్, నవంబరు 0:

శ్రీ న్గోయెన్గోక్‌తో ప్రధాన మంత్రిగా దక్షిణ వియత్నాంలో ఏర్పడిన నూతనప్రభుత్వాన్ని బ్రిటన్ అమెరికా ప్రభుత్వాలు గుర్తించాయి.

ఈ సందర్భంలో సైగాన్‌లోని అమెరికా రాయబారి శ్రీ హెన్రీకాబట్ లాడ్జి కొత్త ప్రభుత్వానికి ఒక సందేశం అందజేస్తున్నారని అమెరికా విదేశాంగశాఖ ప్రకటించినట్లు వాషింగ్టన్‌నుంచి వచ్చిన వార్తలు తెల్పుతున్నాయి.

ఉభయదేశాలమధ్య కల సంబంధాలను "ఇకమీదటకూడా పరస్పరం ప్రయోజనకరంగా" అభివృద్ధి పరచుకోవాలంటూ వియత్నాం తాత్కాలిక ప్రభుత్వం వ్యక్తం చేసిన కోరికపట్ల అమెరికా తన ఈ సందేశంలో హర్షం వెల్లడించినట్లు విదేశాంగశాఖ వివరించింది.

భారత్‌కు సందేశం

న్యూఢిల్లీ, నవంబరు 7: దక్షిణ వియత్నాం కొత్త ప్రభుత్వం తన విధానాన్ని ప్రకటిస్తూ పంపిన సందేశం భారత ప్రభుత్వానికి అందింది.

ఆంతర్జాతీయ సంబంధాల రంగంలో సూర్యవు ప్రభుత్వం తెలుపుతున్న ఒప్పందపట్టిని పాటించనున్నట్లు కొత్త ప్రభుత్వం తన ఈ సందేశంలో హామీ ఇచ్చిందని తెలిసింది.

లాడ్జితో మాజీ అధ్యక్షుని మంతనాలు

సైగాన్, నవంబరు 7: ఈ నెల 1 వ తేదీన దక్షిణ వియత్నాంలో ఆకస్మికంగా సైనిక తిరుగుబాటు ప్రారంభమైన తరువాత అధ్యక్షుడు నోదిన్‌జెం అమెరికా రాయబారి శ్రీ హెన్రీ కాబట్‌లాడ్జిని పిలిపించి, ఈ సైనిక తిరుగుబాటువల్ల అమెరికా వైఖరి ఏమిటని ప్రశ్నించారని విశ్వసనీయ వర్గాల ద్వారా నేడు తెలిసింది. అప్పటికి తిరుగుబాటు సైనికదళాలు పట్టణాన్ని ముట్టడించాయి కాని, అధ్యక్షునిభవనాన్ని చుట్టుముట్టలేదు.

పరిస్థితి చాలా గందరగోళంగా ఉన్నదనీ, అధ్యక్షుడు జెంకు ఏమిప్రమాదం జరుగుతుందోనని తాము ఆందోళన చెందుతున్నామనీ శ్రీ లాడ్జి సమాధానం చెప్పారట. తమ సహాయం అవసరమనితోస్తే పిలిపించవలసిందని కూడా ఆయన తెల్పారట.

ఆతరవాత అరగంటకు విన్యనాయకులవద్దనుంచి శ్రీ జెంకు మొట్టమొదటిసారిగా టెలిఫోన్ పిలుపు వచ్చిందనీ, ఒకరితరువాత ఒకరుగా పలువురు సైనికాధికారులు లొంగిపోవలసిందనీ, దేశం విడిచి వెళ్ళవలసిందనీ శ్రీ జెంకు సలాహాదారులకూడా ఈ వర్గాల వారు తెలియజేశారు.

కర్ ఫ్యూ రద్దు

నోదిన్ జెం ప్రభుత్వంపై జరిపిన తిరుగుబాటు సందర్భంలో నవంబరు 1 వ తేదీన దేశవ్యాప్తంగా విధించిన కర్ఫ్యూను విప్లవ సైనికమండలి నేడు రద్దుచేసింది.

విప్లవసమితి అధ్యక్షుడు మేజర్ జనరల్ డువాంగ్‌వాన్‌మిన్ కర్ఫ్యూ ఉపసంహరణ ఉత్తర్వుపై నిన్న సంతకం చేశారని వియత్నాం అధికార వార్తాసంస్థ తెలియజేసింది.

సంస్కరణలను ప్రవేశపెట్టే విషయంలోనూ, తమ సోదరుడు శ్రీ మాను, ఆయన భార్యను దేశంనుంచి బహిష్కరించే విషయంలోనూ అధ్యక్షుడు నోదిన్‌జెం చేసిన వాగ్దానాలను పాటించకపోవటంవల్ల, ఆయన ప్రభుత్వాన్ని పడగొట్టాలని సైనికనాయకులు నిశ్చయించుకొన్నట్లు రక్షణమంత్రి మేజర్ జనరల్ టాన్‌థట్‌నన్ నేడు ఇక్కడ విలేకరులగోష్ఠిలో తెల్పారని వియత్నాం వార్తాసంస్థ పేర్కొన్నది.

గత ఆగస్టు మాసంలో బౌద్ధుల ఉద్యమం ప్రారంభమైన తరిమిలా నిర్బంధించిన బౌద్ధులను, విద్యార్థులను జెంప్రభుత్వం విడుదల చెయ్యనందువల్లకూడా ఈ నిర్ణయానికి రావటం జరిగిందనీ ఆయన వివరించారు.

ఆంధ్రప్రదేశ్ శాసన సభా సమావేశం

హైదరాబాద్, నవంబర్ 8: ఆంధ్రప్రదేశ్ శాసనసభ శీతాకాల సమావేశము రేపు మధ్యాహ్నం గవర్నరు ప్రసంగంతో ప్రారంభమవుతుంది. గవర్నరు వారిని స్వీకరించిన తరువాత ఇదే వారి మొదటి ప్రసంగము.

గవర్నరు ప్రసంగానికి వందనములు తెలిపే ప్రతిపాదనపై నవంబరు 11 నుండి చర్చ జరుగుతుంది.

ఈ సమావేశము ముందుకువచ్చే బిల్లుల్లో సమీకృత సహకారబిల్లు, గ్రామీణ విద్యుదీకరణ బిల్లుపై సెలెక్టు కమిటీ నివేదిక, సమీకృత పంచాయతీలబిల్లు మొదలైనవున్నాయి అర్థికమంత్రి 1963-64 కు ఆదనపు పద్దులను ప్రతిపాదిస్తారు సమావేశము నెలాఖరువరకు జరుగవచ్చును.

యుగోస్లావియాకు అమెరికా సహాయం నిలుపుదల

ఆర్థిక సైనిక సహాయం నిల్పుదల ప్రతిపాదనకు సెనెట్‌లో విజయం

వాషింగ్టన్, నవంబరు 8:

యుగోస్లావియాకు అమెరికా ఇస్తున్న సైనికసహాయాన్ని, ఆర్థికసహాయాన్ని పూర్తిగా నిషేధించాలని అమెరికా సెనెట్ తీర్మానించింది.

అమెరికా సైనిక సహాయాన్ని గూర్చిన పర్వులో ఈ ప్రతిపాదన వచ్చింది. సెనెట్ ఈ ప్రతిపాదనను నోటిమాట ఓటుతో ఆమోదించింది.

స్టాలిన్‌లో తగాదాపడి శ్రీ టిటో రష్యాతో రాజీపడం తెచ్చుకొన్నతర్వాత రష్యా, యుగోస్లావియాకు ఇస్తున్న సహాయాన్ని నిల్పివేసింది. అప్పుడు అమెరికా యుగోస్లావియాకు అన్నివిధాలుగాను సహాయం చేయడానికి నిశ్చయించుకొని, ఇప్పటిదాకా అట్లా చేస్తూనే వుంది.

ఇప్పుడు తిరిగి రష్యాకు, యుగోస్లావియాకు సాన్నిహిత్యం అధికం అవుతూవున్నందున్నూ, అమెరికాలో చాలామంది ఇంకా సహాయం చేయడం ఎందుకు? అన్న అభిప్రాయం కల్గింది. దానియొక్క ప్రతిఫలనమే సెనెట్‌యొక్క ఈ నిర్ణయానికి కారణమై వుండవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

భారత్‌కు హాలండ్ ఆర్థిక సహాయం

6 కోట్ల 50 లక్షల గిల్డర్లు: ఒప్పందంపై సంతకాలు

హేగ్, నవంబర్ 8: బుణదాతల బృందం సమావేశంలో చేసివున్న వాగ్దానాన్ని అనుసరించి హాలండు భారత్‌కు 6 కోట్ల 50 లక్షల గిల్డర్ల బుణాన్ని మంజూరుచేసింది. ఇందుకు సంబంధించిన ఒప్పందంపై నిన్న సంతకాలు జరిగాయి.

[650 లక్షల గిల్డర్లు అనగా దాదాపు 845 లక్షల రూపాయలు].

భారత తృతీయ ప్రణాళికకు ఆవశ్యకమయ్యే సామగ్రులను కొనుక్కోడానికి, ఇతరమైన సరకులను సమకూర్చుకోడానికి ఈ మొత్తం వినియోగించబడుతుంది.

ఈ కుదిరిన ఒప్పందంపై భారతదేశం తరపున రాయబారి శ్రీ రాజ్‌కుమార్ రఘునాథ సిన్హా, హాండు తరపున జాతీయ పెట్టుబడి బ్యాంకు అధ్యక్షుడు శ్రీ పి. ఎ. బారన్, డైరెక్టరు శ్రీ పి. సి. మూలు సంతకాలు చేశారు

ఫ్రాన్సుచే దండిగా అణుబాంబుల ఉత్పత్తి

నాటో సంకీర్ణ అణుబలగం ఏర్పాటుకు ప్రాతికూల్యం

పారిస్, నవంబరు 8:

ఫ్రాన్సు అణుబాంబులను దండిగా ఉత్పత్తిచేయటం ఈ నేడాది శుక్రవారంనుంచీ జరుగుతున్నదనీ, 'మొట్టమొదటి అణుబలగం' అనేది 'వాస్తవం' అయిందనీ సాయుధబలగాల మంత్రి పీరీ మెస్మెర్ నిన్న పార్లమెంటులో చెప్పారు.

ఫ్రాన్సు అణుబలగం ఉపయోగానికి సిద్ధం అని తేలటంతోటే దానిని అమెరికా, బ్రిటన్ బలగాలతో సమన్వయించటమవుతుందని నాటో పార్లమెంటేరియన్ల సమావేశానికి సైనిక, రాజకీయ ఉపసంఘాలు సమర్పించిన నివేదికలు ఖండించాయి.

సైనిక ప్రాధాన్యం దృష్ట్యా చూస్తే దీనిని ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతమాత్రం లేదని సైనిక ఉపసంఘం అభిప్రాయపడింది.

యుద్ధానికీ, శాంతికీ సంబంధించిన ప్రధాన నిర్ణయాల సందర్భంలోనూ, అణ్వాయుధాల వినియోగం విషయంలోనూ నాటో దేశాల మాటకు విలువ నివ్వటమా, మానటమా అన్న ప్రాతిపదిక సమస్య ఈ బలగం ఏర్పాటువల్ల పరిష్కారంకాదనీ, కావలసింది సమష్టి వ్యూహ రచనపద్ధతిని రూపొందించటమనీ రాజకీయసంఘం అభిప్రాయపడింది.

సమష్టివ్యూహ రచనాపద్ధతివల్ల క్రమేణా అణ్వాయుధాలపై సమష్టి ఆధిపత్యం ఏర్పడగల అవకాశం కలుగవచ్చునని కూడా ఆ సంఘం భావించింది.

బ్రిటన్ కార్మికప్రభుత్వానికి చెందిన శ్రీ పాట్రిక్ గోర్డన్‌వాకర్ సమావేశంలో మాట్లాడుతూ, నాటోకు సంబంధించిన అణ్వాయుధ అదుపు లక్ష్యాలుకేవి ఏర్పాటును మార్చు చేయాలనీ బ్రిటన్, ఫ్రాన్సు, పశ్చిమజర్మనీ, అమెరికాలలో కూడిన ఒక 'డైరెక్టరేటు'ను ఏర్పాటు చేయాలనీ అన్నారు. ఈ డైరెక్టరేటు సమష్టిగా వ్యూహాలను చేయాలనీ, తుది నిర్ణయంమాత్రం అమెరికా అధ్యక్షునికి వుండాలనీ ఆయన అన్నారు.

సమన్వయించటానికి సిద్ధమని ఆయన అన్నారు.

ఫ్రాన్సు స్వయంగా అణుబలగాన్నినిర్మించుకోవటాన్ని సమర్థిస్తూ, స్వతంత్రఅణుబలగం లేని దేశమేదీ నిజమైన స్వతంత్రదేశం కాజాలదని బ్రిటన్ కొత్తప్రధాని సర్ అలెక్ డగ్లస్ హోమ్ చెప్పడంచేత అభిప్రాయాన్ని ఆయన ఉదహరించారు.

ఇదిట్లా వుండగా, నాటోకు సంకీర్ణ అణుబలగం వుండటం సైనికంగా నిరుపయోగంఅనీ, శుష్కదండగలనీ నాటో పార్లమెంటేరియన్ల సమావేశానికి సైనిక, రాజకీయ ఉపసంఘాలు సమర్పించిన నివేదికలు ఖండించాయి.

సైనిక ప్రాధాన్యం దృష్ట్యా చూస్తే దీనిని ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతమాత్రం లేదని సైనిక ఉపసంఘం అభిప్రాయపడింది.

యుద్ధానికీ, శాంతికీ సంబంధించిన ప్రధాన నిర్ణయాల సందర్భంలోనూ, అణ్వాయుధాల వినియోగం విషయంలోనూ నాటో దేశాల మాటకు విలువ నివ్వటమా, మానటమా అన్న ప్రాతిపదిక సమస్య ఈ బలగం ఏర్పాటువల్ల పరిష్కారంకాదనీ, కావలసింది సమష్టి వ్యూహ రచనపద్ధతిని రూపొందించటమనీ రాజకీయసంఘం అభిప్రాయపడింది.

సమష్టివ్యూహ రచనాపద్ధతివల్ల క్రమేణా అణ్వాయుధాలపై సమష్టి ఆధిపత్యం ఏర్పడగల అవకాశం కలుగవచ్చునని కూడా ఆ సంఘం భావించింది.

బ్రిటన్ కార్మికప్రభుత్వానికి చెందిన శ్రీ పాట్రిక్ గోర్డన్‌వాకర్ సమావేశంలో మాట్లాడుతూ, నాటోకు సంబంధించిన అణ్వాయుధ అదుపు లక్ష్యాలుకేవి ఏర్పాటును మార్చు చేయాలనీ బ్రిటన్, ఫ్రాన్సు, పశ్చిమజర్మనీ, అమెరికాలలో కూడిన ఒక 'డైరెక్టరేటు'ను ఏర్పాటు చేయాలనీ అన్నారు. ఈ డైరెక్టరేటు సమష్టిగా వ్యూహాలను చేయాలనీ, తుది నిర్ణయంమాత్రం అమెరికా అధ్యక్షునికి వుండాలనీ ఆయన అన్నారు.

గజరాజు చలగాటం

జొహాన్నెస్‌బర్గ్, నవంబరు 7: ఎక్స్‌బర్గ్ అనేచోట సర్కస్‌తాలూకు ఏనుగు ఒకటి నేడు పోలీసుస్టేషన్‌కు వచ్చి, ఆ పోలీసుస్టేషన్ ద్వారాలను, ద్వారబంధాన్ని ఊడబెరికి వెంట బెట్టుకుపోయింది.

ఎక్స్‌బర్గ్ అనే పట్టణం జొహాన్నెస్‌బర్గ్‌కు 15 మైళ్లదూరంలో వుంది. అక్కడ ఒక సర్కస్ అడుతోంది. ఆ సర్కస్‌లోంచి ఈ ఏనుగు తప్పించుకువచ్చి పోలీస్‌స్టేషన్‌లో దూరింది. అక్కడ వేరాలను సమీపించే స్థానంవద్దకు వెళ్లి, ఆ సమీపవున్నకాలను తొలగించడానికి ప్రయత్నం చేసింది. అక్కడవున్న పోలీసులకు ఇది చాలా ఆశ్చర్యాన్ని కల్గించింది. వారు ఆ వున్నకాలను అక్కడినుంచి తొలగించారు.

ఏనుగు అంతటితో ఆగలేదు. టెలిఫోన్‌ను తొలగించడానికి ప్రయత్నం చేసింది. పోలీసులు దానినిగూడా దూరంగా తీసుకుపోయారు.

ఈ ఏనుగు ఇట్లా ఇంకా ఎక్కువ ఆగడం చేయకముందు మావటీడు వచ్చి దానిని తోలుకుపోయాడు.

నేరాల పట్టివేతకు ఆధునిక పద్ధతుల అనుసరణ

ప్రధాని నెహ్రూ విజ్ఞప్తి: ప్రజాసహకారం ముఖ్యం: పోలీసుదళాల విధినిర్వహణ పోటీలు

న్యూఢిల్లీ, నవంబరు7: పోలీసుదళం విజయవంతంగా పనిచేయగలగాలంటే ప్రజా సహకారం అత్యంత ముఖ్యమయినదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు సూచించారు.

అఖిలభారత పోలీసుదళం పదవ విధినిర్వహణ పోటీల ముగింపు వుత్సవంలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ పోలీసులం ప్రధాన కర్తవ్యం నేరాన్ని అదుపులో వుంచడం, వ్యక్తి లేదా జాతీయ ఆస్తులను కాపాడడం, శాంతి భద్రతల సంరక్షణ, అని చెప్పారు. విధి నిర్వహణలో ప్రజా సహకారం ఎంత ఎక్కువగా లభిస్తే, వారివని అంత సులభం అవుతుందని అన్నారు. ఇంకా ఇలా ప్రసంగించారు.

"సమర్థతతో, త్వరగా, పనిచేయాలంటే పరిశోధన తాలూకు ఆధునిక పద్ధతుల గురించి బాగా తెలుసుకోవాలి. పోలీసులు, పోలీసు అధికారులు, వని చాలా గౌరవప్రదమయినది, బాధ్యతతో కూడినది. ప్రజల విశ్వాసాన్ని, సుభద్రతాన్ని చూరగొనాలి. నేరస్థులు, సంఘవ్యతిరేక శక్తులు, వాటా ప్రమాదకరంగా తయారవుతున్నారు. వారికి ఆధునికశాస్త్ర విజ్ఞానం తోడ్పడుతుంది. కనుక పోలీసులు కూడా ఆధునిక పద్ధతులు, పరికరాలు, గురించి బాగా తెలుసుకుంటేనే వారిని గురించి ఆచూకీ తీసి, నేరాలను పట్టివేయగలరు."

"పోలీసు విధులు జాతీయ పునర్నిర్మాణంలో ప్రముఖపాత్ర వహిస్తాయి. సాంఘిక సంక్షేమానికి తోడ్పడే కనుక పోలీసులు భిన్నప్రాంతాల ప్రజలలో పరస్పరభావాన్ని బలంగా పెంపొందించేట్లు చూడాలి."

శ్రీ నెహ్రూ వివిధ పోటీలలో గెలుపొందిన జట్టులకి బహుమతులు పంచారు.

సోవియట్ రష్యాకు అమెరికా గోధుమలు

మాస్కో, నవంబర్ 8: అమెరికాలో గోధుమల కొనుగోలుపై రష్యా సాగిస్తున్న మంతనాలు సుముఖంగా సాగుతున్నట్లు సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ ప్రకటించారు.

ఈ వ్యవహారంలో ఒప్పందం కుదరవచ్చునని గూడా ఆయన అన్నారు.

శ్రీ కృశ్చేవ్ ఇంకా ఇట్లా అన్నారు అమెరికాలో గోధుమ వర్తకులు ఇప్పుడు సజలైన మార్గానికి వచ్చినట్లు వార్త వచ్చింది. ఉభయులు సమాన ప్రతిపత్తి కల్గి మంతనాలు జరుపుకుంటే ఒప్పందం కుదురుతుంది."

మొన్న శ్రీ కృశ్చేవ్ ఈ గోధుమల బేరాన్ని గురించి మాట్లాడుతూ అమెరికన్ ఓడరేవుల విషయంలో పేచీ పెడుతున్నారని, అందువల్ల ఈ బేరం కుదిరేట్లులేదని అని వున్నారు.

ఆంధ్ర సారస్వత పరిషత్ శిక్షణ తరగతులు

హైదరాబాద్, నవంబరు 8. ఆంధ్ర సారస్వత పరిషత్ నిర్వహించే ప్రాథమిక, ప్రవేశ పరీక్షలకు శిక్షణ తరగతులు నవంబరు 9 నుండి పరిషత్ భవనములో జరుగుతాయి. ఈ పరీక్షలను ప్రభుత్వము తృతీయ, ద్వితీయ తరగతి భాషాపరీక్షలతో సమానముగా గుర్తించి వున్నారు.

బిస్కెట్టనలోని గొప్పతనం

బొంబాయి, నవంబరు 7: ఒక పట్టణంలో ఎటువంటి ప్రజబ్బార్లో తెలుసుకోవాలంటే నాలుగు వీధులూ తిరిగి బిస్కెట్టనం చేయటమే ఉత్తమమైన మార్గమని ఉపరాష్ట్రపతి డా. జకీర్‌హుస్సేన్ ఉద్ఘాటించారు.

ఢిల్లీలోని జాతీయ ముస్లిం విద్యాసంస్థ 'జామియామిలియా'కొరకు నిధులను సేకరించడానికి వచ్చిన ఆయన ఏడుగురు వారు 'ఫకీర్'గా మారుటం భారతం. ఆ అనుభవాన్ని ఇప్పటికి తెల్పుకుంటూ వారు పై మాటలను అన్నారు.

నేపాల్ యాత్ర సమాప్తి: ఢిల్లీకి రాష్ట్రపతి రాక

న్యూఢిల్లీ, నవంబరు 8: [illegible] నాలుగు రోజులపాటు అధికార పర్యటనం రాష్ట్రపతి డా. ఎస్. రాధాకృష్ణన్ నేడు ఇక్కడకు తిరిగివచ్చారు.

పాలం విమానాశ్రయంవద్ద ప్రధాని శ్రీ నెహ్రూ, కేంద్ర మంత్రులు, సైన్యాధిపతులు, దౌత్య వర్గాలవారు రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

ఖట్మాండులో వీడ్కోలు

ఖట్మాండు, నవంబరు 8: నేపాల్‌లో నాల్గురోజుల పర్యటనను ముగించుకొని రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ ఐ.ఎ.ఎఫ్. విమానంలో న్యూఢిల్లీకి బయలుదేరారు.

రాష్ట్రపతి పిడిచేసివున్న భవనానికి నేపాల్‌రాజు శ్రీ మహేంద్రవెళ్లి ఆయన్ను విమానాశ్రయానికి వెంటబెట్టుకు తీసుకువచ్చారు.

విమానాశ్రయంలో నేపాల్ ప్రధాని శ్రీ తులసీగిరి, విదేశీ రాయబారులు, భారతోద్యోగులు, వారికుటుంబాలు రాష్ట్రపతికి వీడ్కోలు ఇచ్చారు.

నేపాల్ సైన్యం గౌరవ వందనాలను ఆయన తిలకించారు.

రాష్ట్రపతి బయలుదేరిన అనంతరం ఆయన వీడ్కోలు సందేశాన్ని నేపాల్ రేడియో ప్రసారం చేసింది.

సర్ సయ్యద్ వర్ధంతి

హైదరాబాద్, నవం 8: ఉర్దూమజ్లిస్ ఆధ్వర్యాన నవంబర్ 23, 24 తేదీలలో హిమాయత్‌నగర్ ఉర్దూహాల్లో సర్ సయ్యద్‌వర్ధంతి జరుగుతుంది. ఈ సందర్భమున ఉర్దూ సాహిత్యము, వక్తికల ప్రదర్శనముకూడా ఏర్పాటు చేస్తున్నారు.

భద్రతా మండలి సమావేశంవాయిదా

ఐక్యరాజ్యసమితి, నవంబర్ 7: రేపు మంగళవారంనాడు జరగవలసివున్న భద్రతా మండలి సమావేశం ఇప్పుడు వాయిదా వేయబడినట్లు సమితి అధికారి ఒకరు ప్రకటించారు. తిరిగి ఈ సమావేశానికి ఇంకా ఒక తేదీ అంటూ నిర్ణయం కాలేదని, అది తర్వాత నిర్ణయం అవుతుందనిగూడా ఆయన అన్నారు.

అల్జీరియా — మొరాకో తగాదా విషయమై ఆఫ్రికారాజ్యాల విదేశాంగమంత్రులు ఆడిస్‌అబాబాలో సమావేశం అవుతున్నారు గనుక, మండలి ఈ సమావేశాన్ని వాయిదా వేయవలసిందిగా ఆఫ్రికారాజ్యాల ప్రతినిధులు కోరినట్లు తెలియవస్తున్నది.

రివాల్వర్ కాల్పులలో ఆంధ్రకు అగ్రస్థానం

న్యూఢిల్లీ, నవంబరు 7: వివిధ రాష్ట్రాలకు చెందిన 14 మంది పోలీసులకు, అధికారులకు ప్రధాని శ్రీ నెహ్రూ నేడు ప్రాణరక్షణ పతకాలను బహూకరించారు. అమోఘమయిన ధైర్యసాహసాలు ప్రదర్శించి ప్రాణాలు కాపాడినందుకు ఈ పతకాలు ఇచ్చారు. ఈ 14 మందిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎ. లక్ష్మణ్ నాయక్ ఒకరు.

మిగతావారు: కాన్‌స్టబుల్ రాం భారోస్ మిస్సర్ (వ. బెం.), రోషన్‌లాల్ (పం), సి. ఆర్. చోగరీ, చంద్రభానులక్ష్మణ్ గాయకవాడ్ (మహా), సనిని సర్కార్ (వ. బెం.), ఇన్‌స్పెక్టరు ఎస్. ఎస్. ఇందుర్ కుర్ (మ. ప్ర.), కాన్‌స్టబుల్ షణ్ముఖంపిళ్లై (మద్రాసు), శివప్రతాప్‌సింగ్ (యు. పి.), పి. వి. కృష్ణప్ప (మైసూరు), ఎస్. ఎస్. తోమర్ (మహా) శర్వాణ్ సింగ్ (పిఫా), సీతారాం (మహా.)

నేరాల దర్యాప్తులో శాస్త్రీయ సాధనాల వాడకానికి సంబంధించిన పోటీలో పశ్చిమ బెంగాల్, బీహారు, ఆంధ్రప్రదేశ్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించుకున్నాయి. దందగజాల దూరంనుంచి తుపాకీ కాల్పు పోటీలో పంజాబ్‌కు ప్రథమస్థానం వచ్చింది. 200 గజాల దూరంనుంచి కాల్పు పోటీలో పశ్చిమ బెంగాల్‌కు ప్రథమ బహుమతి, ఆంధ్రప్రదేశ్‌కు ద్వితీయ బహుమతి వచ్చాయి. రివాల్వరు కాల్పు పోటీలో ఆంధ్రప్రదేశ్ సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ లక్ష్మణ్‌కు ప్రథమస్థానం లభించింది. ఉత్తమ పోలీసు ఛాయాగ్రాహకునిగా శ్రీ ఓంప్రకాశ్ (ఢిల్లీ) ఎన్నికయారు.

సంపాదకుల మహాసభ

స్థాయీసంఘం సభ్యులు

న్యూఢిల్లీ, నవం 8: అఖిల భారత వార్తాపత్రికా సంపాదకుల సభాధ్యక్షుడు ఈ. పి. కె. భట్టాచార్యసభ స్థాయీ సంఘం సభ్యులుగా దిగువవారిని ఎన్నుకున్నారు.

శ్రీ జి. ఈ. పవర్ (స్టేట్స్‌మన్), శ్రీ పి. బి. నాయర్ ((ఫ్రీప్రెస్ జర్నల్), శ్రీ ఆర్. మాధవన్‌నాయర్ (ట్రిబ్యూన్), శ్రీ కె. సుబ్రమణ్యం (పి. టి. ఐ), శ్రీ హరిష్ పి. హెచ్. కాకతి (ఆస్పాబాణి). శ్రీ సయ్యద్ జహీర్‌హుస్సేన్ సంగారి (డెయిలీ సంచిక్, జమ్మూ), శ్రీ రాధానాథ్ రథ్ (సమాజ్, కటక్)

శ్రీ వై. పిచ్చిరెడ్డి మృతి

హైదరాబాద్, నవం 8: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కమిషన్ సభ్యుడు శ్రీ వై. పిచ్చిరెడ్డి ఇవాళ ఉదయం ఉస్మానియా జనరలు ఆస్పత్రిలో గుండెపోటు ఫలితముగా చనిపోయారు. నిన్నరాత్రి వీరిని ఆస్పత్రిలో చేర్చారు.

శ్రీ పిచ్చిరెడ్డి పదమ్మి మద్రాసు రాష్ట్రంలోను, ఆంధ్రప్రదేశ్‌లోను ఉపన్యాసముచేసి ఇటీవలే తిరిగివచ్చారు. ఆ పర్యటనల సందర్భంగా రిక్షాలో ఎక్కినారు. ఆ పర్యటనల సందర్భంగా కమిషన్ సభ్యులుగా వీరుకూడా వెళ్లారు. వారికి భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె వున్నారు. అంత్యక్రియలు రేపు ఉదయం జరుగుతాయి.



జగ్గయ్యపేటలో మండుగుండ. సామగ్రి పేలి ప్రాణనష్టం

ముగ్గురు స్త్రీలు, అయిదుగురు పిల్లలు మరణం: రెండు ఇళ్లు నేలమట్టం

జగ్గయ్యపేట, నవంబరు 7: ఇక్కడ ఒక బారీడైనామైటు ఇంట్లో గతరాత్రి 11 గంటలకు దీపావళి కోసం తెచ్చిన టపాకాయలు పగైరాలు పేలిపోయాయి. రెండు ఇళ్లు ఎగిరిపోయినవి. ముగ్గురు స్త్రీలు, అయిదుగురు పిల్లలు అక్కడికక్కడ చనిపోయారు.

స్థానికి అగ్నిమాపకదళాధికారి వెంటనే వెళ్ళి, ఆ ఇళ్ళలో చిక్కుకొనిపోయినవారి శవాలను బయటకు తీశారు. ఇంకా వున్న శవాలకోసం నేటి ఉదయం సోదా చేశారు. గాయపడిన నలుగురిని గవర్నమెంటు ఆసుపత్రిలో చేర్చారు. వీరిలో ఇద్దరు గాయాల వల్ల ఆ తర్వాత మరణించారు. గాయపడిన వారినుంచి తాలూకా మేజిస్ట్రేటు మరణ వాంగ్మూలం తీసుకున్నారు పోలీసులదర్యాప్తు సాగుతున్నది. ఇలాంటి ప్రమాదం జరగడం ఇక్కడ ఇదే ప్రథమం.

(స్వ. వి.)

* వర్గ ప్రకటనలు *

టెండరు నోటీసు

ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు

No. AA6/7558/63/4-11-63

టెక్నాలజీ డిపార్టుమెంటుకు ఫర్నిచర్ సప్లయిచేయుటనికై సీలువేయబడిన టెండర్లు రిజిస్ట్రారు, ఆంధ్ర యూనివర్శిటీ, వాల్తేరు వారిచే 18-11-63 తేదీ సా॥ 4 గంటల వరకు అందుకొనబడును. షెడ్యూళ్ళు, స్పెసిఫికేషనులు కావలసినవారు రిజిస్ట్రారు వారికి దరఖాస్తుచేస్తూ, వాని ఖరీదుక్రింద రు. 4/- చెల్లించి పొందవచ్చును.

(ఎ. ఎస్. సీతారామయ్య)
అసిస్టెంట్ రిజిస్ట్రారు (అకౌంట్స్),
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.

టెండరు నోటీసు

ఆంధ్రా యూనివర్శిటి, వాల్తేరు

No. AA6/7995/63/2-11-63

న్యూక్లియర్ కెమిస్ట్రీ డిపార్టుమెంటుకు కావలసిన ఫర్నిచర్ సప్లయిచేయుటనికై సీలువేయబడిన టెండర్లు రిజిస్ట్రారు, ఆంధ్ర యూనివర్శిటీ, వాల్తేరు వారిచే 18-11-63 తేదీ సా॥ 4 గంటలవరకు అందుకొనబడును. షెడ్యూళ్ళు, స్పెసిఫికేషనులు కావలసినవారు రిజిస్ట్రారు వారికి దరఖాస్తుచేస్తూ, వాని ఖరీదుక్రింద రు. 10/- చెల్లించి, పొందవచ్చును. (వి. ఎస్. సీతారామయ్య)
అసిస్టెంటు రిజిస్ట్రారు (అకౌంట్సు)
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు,

ఒరిస్సా ప్రభుత్వము

ఏరో ఇంజను ఫ్యాక్టరీ ప్రాజెక్టు

No. 1660. ఉక్కు ఆంగిల్ బరన్ లేక ట్యూబులర్ రూఫ్ ట్రుసెస్ సప్లయిచేసి వెల్డింగు పనికి యీ క్రింది సంతకముదారునిచే సీలుచేసిన కోటేషనులు 1963 నవంబరు 25-వ తేదీ మ॥ 3 గంటలవరకు అందుకొనబడును. సీల్డు కోటేషనులు కాల్ నోటీసు నందు తెలిపిన వివరముల ప్రకారము పంపుకొనవలెను. నవరు కాల్ నోటీసుకాపీ ఒకటికి వది పైసలు మాత్రము చెల్లించి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, కన్‌స్ట్రక్షన్ డివిజన్ నెం. 1 ఏరో ఇంజన్ ఫ్యాక్టరీ ప్రాజెక్టు, కోరాపుట్ వారివద్ద పొందవచ్చును.

ఎ. సి. పాధి,
చీఫ్ కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్,
ఏరో ఇంజన్ ఫ్యాక్టరీ ప్రాజెక్టు, భువనేశ్వర్.

మెడికల్ రిజిస్ట్రేషన్

త్వరల ప్రారంభింపబడినది

GOVT. OF WEST BENGAL

మెడికల్ రిజిస్ట్రేషన్ మా ద్వారా సులభంగా పొందు ఏర్పాట్లుగలవు. వివరాలకు రు.2/- పంపి డా॥ డి. హనుమంతరావు RMP. 1767, మహాంకాళి స్ట్రీటు, సికింద్రాబాదు

రిజిస్టర్డు చిత్రకూట కొండమూలిక

1-12-63 పూర్ణిమనాడు పాల పాయసం (క్షీరంలో) తినికుంటేఉబ్బసం,రొమ్ముపడిశం, దగ్గు, పూపిరాడకపోవటం మొదలైన నవినివారణ మగును. బాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager, Shri Mahatma Nagababa, Ayurvedashram, P.O. Chitrakot, U.P.

ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్

ఖమ్మంజిల్లా, పోచారం సందరి బారైట్స్ గనికి లేక కర్నూలుజిల్లా, వెల్దుర్తి దగ్గర్ ఓర్ గనికి బ్లాస్టింగ్ మేస్త్రీల ఉద్యోగములు 3 దింటికి ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ వారిచే దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు :

1. 21 సం॥ లకు పైనుండవలెను.
2. చదివినవారుగ వుండవలెను. లేక
3. చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ మైన్స్, ఇండియా వారిచే ఒసగబడు షాట్ ఫైరర్స్ సర్టిఫికేటుపొందిగాని లేక ఓవర్‌కాస్ట్ మరియు భూమిక్రింద గల సారంగములందు కనీసము 3 సం॥ ల బ్లాస్టింగ్ లవరేషన్ అనుభవము వుండవలెను.

(బ్లాస్టింగునందు ఏకీకృతయైనను పొందిన అభ్యర్థులకు లేక స్టేండర్డ్ సెయింట్‌జాన్స్ అంబులెన్స్ అసోసియేషన్‌వారి ఫస్ట్-ఎయిడ్ నందు సర్టిఫికేటు గలవారికి ప్రాధాన్యగలదు.)

జీతం: రు. 100-4-120-5-135.

దరఖాస్తుకై ప్రత్యేక ఫారము నిర్ణయించ లేదు. కావలసిన అభ్యర్థులు మేనేజింగ్ డైరెక్టర్, ఏ. పి. మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, ఫతేమైదాన్ రోడ్, హైదరాబాద్-4 వారికి తేదీ 20-11-63 న గాని అంతకు ముందుగాని దరఖాస్తు చేయవలెను.

(ఎస్. వి. రత్నం),
కార్యదర్శి,
ఏ. పి. మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్,
హైదరాబాద్.

మద్రాసు, స్మాల్ కాసెస్ IV వ కోర్టు
S. No. 2854/63

పిటిషనరు/వాది : రెంగమ్మ.
ప్రతివాది : శకుంతల, రేబెల్ల గ్రామము, రేబెల్ల పోస్టు కోవూరు తా॥ (నెల్లూరు జి॥)
రు. 159-50 అను వసూలు చేయుటకై దాఖలైన పై దావా 25-11-63 తేదీ ఉ॥ 10-45 గంటలకు ఆఖరి విచారణకై వాయిదావేయబడినదిగావున ప్రతివాది ఆలోజన హాజరు కానిచో వారోక్షమున తీర్మానమగునని తెలుపడమైనది.

మెసర్స్ వి. జానకిరామన్ & వి. గజపతి,
వాది తరఫు అడ్వకేట్లు.

వర్గ ప్రకటనలు

మీ వ్యాపారాభివృద్ధికి ఏజెంట్లు కావలసినా, భాగస్థులు కావలసినా; మీరు నడుకులు, స్థలాలు, పొలాలు, యంత్రాలు, పశువులు వగైరా విక్రయింప దలచినా; వేలం వేయదలచినా; కొనదలచినా; రుణ దృష్టసహాయము మీ కిరకు, పశువులు, పిల్లలు వగైరా కనుబడకుండాపోయినా; అద్దెలకు యిండ్లు, స్థలాలు కావలసినా; మరణ వార్తలు గాని, శుభవార్తలు గాని వేయ దలచినా; వత్రికాముఖమున బంధు మిత్రులకు కృతజ్ఞత తెలుప దలచినా, పిలుపు అందజేయ గోరినా, ఆంధ్రపత్రిక లో వర్గ ప్రకటనల క్రింద ప్రకటించండి.

లైను ఒకటికి చార్జీ ... రు. 1-25
కనీసపు చార్జీ ... రు. 5-00

వివరములకు :
అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్,
ఆంధ్ర పత్రిక, మద్రాసు-1.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు [ప్రాజెక్టు విభాగము]

శ్రీశైలము ప్రాజెక్టు — శ్రీశైలము

టెండరు నోటీసు నెం. 5/63-64 నకు సవరణ:-

టెండర్లు పుచ్చుకొను ఆఖరు తేదీ **10-12-1963** సాయంత్రము 4 గంటల వరకు పొడిగింపబడినది.

READ

వరుస నెం.	పని పేరు	ధరావత్తు	అప్లికేషనులు తీసుకొను ఆఖరు తేదీ
(a)	శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో సెంట్రల్ ఆఫీసు భవనము కట్టుట	రు. 7,900/-	25-11-1963
(b)	శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో హైస్కూలు భవనము కట్టుట.		

FOR

(a)	శ్రీశైలము ప్రాజెక్టు కాలనీలో సెంట్రల్ ఆఫీసు భవనము కట్టుట	15,000/-	18-9-1963
(b)	శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో హైస్కూలు భవనము కట్టుట.		
(c)	శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో ఆస్పటల్ భవనము కట్టుట.		

గమనిక :- మిగతా నిబంధనలలో మార్పు లేదు.

సూపరింటెండింగ్ ఇంజనీరు, శ్రీశైలం ప్రాజెక్టు.

మీ పార్శిళ్లను

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్ట్ కార్పొరేషన్

రాత్రి రవాణా పార్శిల్స్ ద్వారా

* వేగముగా * భద్రముగా * పొదుపుగా చేరవేయుటకై బుకింగుచేయండి

హైదరాబాదు - విజయవాడ మధ్య, తేదీ *15 నవంబరు 1963* నుండి ప్రవేశపెట్టబడును.

నేడు బుక్ చేయండి - మరునాడు ఉదయం అందుకోండి

రేట్లు: కిలోగ్రాం ఒకటికి 0-08 నయా॥ 80 కిలోగ్రాములనుండి 100 కిలోగ్రాములు రు. 6-40
100 కిలోగ్రాములు, అపైన అసలు రేట్లపై 20% తగ్గింపు.

హైదరాబాదు మరియు విజయవాడలయందు బుకింగు మరియు డెలివరీ పనులు అన్ని దినములలోను ఉదయం 9 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు.

వివరములకు :

చీఫ్ ఇన్‌స్పెక్టర్,
సిటీ బస్ స్టేషన్, హైదరాబాద్.

చీఫ్ ఇన్‌స్పెక్టర్,
విజయవాడ బస్ స్టాండ్, విజయవాడ.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, నవంబర్ 8: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్, హైదరాబాదు.

వరంగల్ సూపర్‌ఫైన్

1. సన్నబియ్యం	68/80
2. దొడ్డబియ్యం	56/58
3. అక్కులుబియ్యం	57/64
4. నంబరు 19 బియ్యం	57/62
5. గొట్టిబియ్యం	54.00
6. నెం. 24 బియ్యం	
7. ఎస్. కె. కే. బియ్యం	
8. కుసుమ బియ్యం	
9. కె. 12 బియ్యం	
10. డిల్లీబోగాలు బియ్యం	
11. తెల్ల జొన్నలు	42/48
12. చాప్తా జొన్నలు	30/37
13. పచ్చ జొన్నలు	31/33
14. పసుపు	150/175
15. కందులు	64/72
16. ఎర్రకందులు	57/64
17. పెసలు	44/52.50
18. మినుములు	58/63
19. లంకలు	
20. శనగలు	48/52
21. ఉలవులు	20/29
22. బెల్లము	80/102.50
23. మిర్చి	180/265
24. చింతపండు	40/83
25. ఉలి గడ్డ	19/24
26. గోధుమలు	54/65
27. ఎర్రగోధుమలు	48/50
28. కుక్క గోధుమలు	54/55
29. కుసుమలు	46/48
30. నువ్వులు	85/110
31. ఇతాది పలుకు చిన్నవి	60/70
32. ఇతాది పప్పు పెద్దది	95/115
33. ఆముదాలు	58/60
34. పత్తి గింజలు	32/34
35. నూవె	16.75
36. పెద్ద కందిపప్పు	90/95
37. చిన్న కందిపప్పు	82/85
38. పెసరపప్పు	80/83
39. శనగ పప్పు	63/66
40. సీన శనగ పప్పు	56/62
41. మినపప్పు	81/82
42. లంక పప్పు	55.00
43. ధనియాలు	82/85
44. ఇతాతికాయ	54/60

వెండిమార్కెట్

హైదరాబాద్, నవంబర్ 8: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890.

1. వెండి 1కిలోగ్రాము రు. 235-00
2. వెండి 10 గ్రాములు రు. 2-40

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, నవంబర్ 8:

వెండి కిలోగ్రాం	రు. 238.00
వెండి (చిల్లరధర) (10 గ్రాములకు)	2.40

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (100 కిలోగ్రాములు) రెడి రు.	169.50

వేరుశెనగ పిండి

72 కిలోగ్రాముల బస్తా) రు.	27.50

ఆముదం

(100 కిలో గ్రాం)

రిరుపత్తూరు రు.	142

వేరుశెనగ కాయలు

(మేలురకం వంట 80 కిలోగ్రాం)

బోల్డు	
నుపీరియర్	
శితాకాలపు వంట	69-00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రాం)

క్వీలన్ యం. యస్.	రు. 52-00
లాంస్	రు. 51.00
రాజా	రు. 51.00

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, నవంబరు 7: డిశంబర్ వాయిదా ధరలు నేడు ఇలా వున్నవి :

ప్రారంభం ధర	33.40
ముగింపు ధర	33.49

హైదరాబాద్, నవంబరు 7: మునిసిపల్ కార్పొరేషన్ అక్కౌంటు పన్నును పల్లకు ఎండు చేపలకుకూడా వర్తింపజేసింది. ఇంతవరకు ఎండు చేపలు, ఎండిన పల్లకు ఈ పన్నులేదు. ఆడ్వకేట్ జనరల్ అభిప్రాయం తీసుకున్న తరువాత కార్పొరేషన్ ఈచర్య తీసుకున్నట్లు తెలుస్తున్నది.



ఐదవ తేదీన మద్రాసు (ఎగ్మూర్) టెన్నిస్ స్టేడియమ్‌లో జరిగిన ఎగ్జిబిషన్ మ్యాచిలో వింబుల్డన్ ఛాంపియన్ మెక్‌స్లీని (అమెరికా) ఓడించిన భారత ఛాంపియన్ ఆర్. కృష్ణన్.

క్రీడారంగం

వాల్తేరులో విశ్వవిద్యాలయ వాలీబాల్ పోటీలఏర్పాటు

వాల్తేరు, నవంబర్ 8: దక్షిణ మండల అంతర్విశ్వవిద్యాలయ వాలీబాల్ టోర్నమెంటు, అఖిల భారత ఫైనలుపోటి వాల్తేరులో జరుగనున్నవి.

దక్షిణమండలం పోటీలకు నవంబర్ 21 వ తేదీ ఉదయం ఏడుగంటలకు ప్రారంభోత్సవం జరుగుతుంది.

ఆంధ్ర, ఉస్మానియా, మద్రాసు, మైసూర్, బరోడా, సుందర్వాడా, బొంబాయి, కేరళ, గుజరాత్, ఉత్కళ, నాగపూర్, పంజాబ్, పూనా విశ్వవిద్యాలయాలు పాల్గొంటున్నవి.

నవంబర్ 28 వ తేదీన అఖిలభారత ఫైనలు జరుగుతుంది.

ఈ టూర్నమెంటు శ్రీ కె. సుబర్మణరావు ఆధ్వర్యంలో జరుగుతుంది.

బొంబాయి ఆంధ్ర జింఖానా ఆటల పోటీలు

చతురంగంలో ఎమ్.ఆర్.కె రావు గెలుపు

బొంబాయి, నవంబర్ 7: దాదర్‌లోకల ఆంధ్ర జింఖానా వార్షిక ఆటలపోటీల ఫైనల్సు మూడవతేదీన జరిగినవి. గెలుపొందిన వారి వివరమిది:

చతురంగం: ఎమ్. ఆర్. కె. రావు.
కాంట్రాక్ట్ బ్రిడ్జి—డి. టి. ఎస్. రావు అండ్ పార్టనర్.
టేబుల్ టెన్నిస్: సింగిల్స్—వి. ఆర్. దీక్షితులు.
డబుల్స్—దీక్షితులు, యెరాని.
బాలురు: సింగిల్స్—రని కుమార్.
క్యారమ్స్: సింగిల్స్—కె. వి. బి. శంకర రావు. డబుల్స్—శంకరరావు, ఫల్నికర్.

రైల్వే డివిజనల్ పోటీలు

విజయవాడ విజయం

విజయవాడ, నవంబరు 5: ఇచ్చటి రైల్వే క్రీడాస్థలిలో జరిగిన ఆరవ రైల్వే డివిజనల్ ఎథ్లెటిక్ పోటీలలో విజయవాడ రైల్వే ఇన్‌స్టిట్యూట్ ప్రథమస్థానం వహించింది.

శ్రీ డి. సత్యనారాయణ మేటి ఎథ్లెట్‌గా నిర్ణయమైనారు.

స్త్రీల గురి పోటీలలో శ్రీమతి పి. డి, ఉనీజా ప్రథమస్థానం వహించారు.

వెంటపగడలో బాడ్మింటన్ పోటీలు

స్థానికజట్టు గెలుపు

గుడివాడ, నవంబర్ 6: గుడివాడ పంచాయతీ సమితి ఆధ్వర్యమున ఈనెల 1 2 3 తేదీలలో వెంట్రప్రగడలో సమితి స్థాయిలో బాడ్మింటన్ పోటీలు జరిగినవి.

సమితి అధ్యక్షులు శ్రీ ఎ. వి. సుబ్రహ్మణ్యం క్రీడాపతాకాన్ని ఎగురవేశారు. గ్రామ పెద్ద శ్రీ కె. సీతారాజ జ్యోతిని వెలిగించారు. ఈ పోటీలలో 24 టీములు బాడ్మింటన్‌లోనూ 11 టీములు చెడుగుడులోను పాల్గొన్నవి.

చెడుగుడులో వానపాములు డి. కె. టి. టీము విన్నర్సుగాను, జనార్దనపురం టీము రన్నర్సుగాను వచ్చారు.

బాడ్మింటన్‌లో వెంట్ర ప్రగడలోని శ్రీ వెంకటేశ్వర మెమోరియల్ 'ఎ' టీము ప్రథమ శ్రేణిలోను, 'బి' టీము ద్వితీయ శ్రేణిలోను గెలుపొందారు. ఇద్దరుగల జట్టులలో భూషణ గుళ్ళ (పండు) యూనియన్ క్లబ్ ప్రథములు గను, వెంట్రప్రగడ టీము రన్నర్సుగను వచ్చారు.

పై ఆటలలో గెలుపొందిన వారికి సమితి అధ్యక్షులు శ్రీ ఎ. వి. సుబ్రహ్మణ్యం తమ పేరులో ఒకరోలింగు నీల్డును బహూకరించారు. తదితర బహుమతులు సమితిలో దాతలచే యివ్వబడినవి. ఆటలు బి. డి. వొ. శ్రీ కె. శీతారామయ్య నిర్వహించారు. బహుమతి ప్రదానం శ్రీ సీతారాజగారు చేశారు.

(స్వ. వి.)

సత్తెనపల్లిలో ఆటల పోటీలు

బాడ్మింటన్, చెడుగుడు

మ్యాచీల ఏర్పాటు

సత్తెనపల్లి, నవంబర్ 5: వత్తి నరసింహారావు మెమోరియల్ ఆటల పోటీలు, సత్తెనపల్లిలో డిసెంబర్ 22 వ తేదీనుంచి జరుగుతవి.

శ్రీ బి. ఎస్. ఎస్. మూర్తి (స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ల్యాండు ఎక్విజిషన్) పోటీలకు ప్రారంభోత్సవం జరుపుతారు.

బాల్ బ్యాట్‌మింటన్ (పైనర్సు, డబుల్సు) చెడుగుడు (సిక్సర్సు) సైకిల్ స్పీడ్‌రేస్, సైకిల్ స్లో రేస్ నిర్వహించబడుతవి. దరఖాస్తులు చేరవలసిన గడువు డిసెంబర్ 12.

పోటీల నిర్వహణకు క్రింది కార్యనిర్వాహక వర్గము ఏర్పాటయినది:

శ్రీ డాక్టర్ అర్జునరెడ్డి (అధ్యక్షులు), శ్రీ మద్ది ఆదినారాయణ (ఉపాధ్యక్షులు), శ్రీ మానుకొండ నరసింహరావు, శ్రీ పి. లక్ష్మీజిజాబు, డాక్టర్ ఘార్జటి రామచంద్రరావు, జనాబ్ మహమ్మద్ అమీన్, శ్రీ చతుర్వేదుల శీతారామశాస్త్రి, శ్రీ కొప్పరపూరి రాములు, వి. వి. కృష్ణమూర్తి (అసిస్టెంటు ఇంజనీరు నాగార్జునసాగర్.)

క్రిష్ణాజిల్లా క్రికెట్ సంఘం స్థాపన

విజయవాడలో

విజయవాడ, నవంబర్ 5: మూడవ తేదీన ఈ క్రిందిసభ్యులు రాష్ట్రీ ఆటగాడు బి. ఎల్. పటే గృహములో సమావేశమై, "క్రిష్ణాజిల్లా క్రికెట్ సంఘము" స్థాపించి క్రింది కార్యకర్తలను ఎన్నుకొన్నారు.

అధ్యక్షుడు : డాక్టర్ బి. ఎల్. పటే.
ఉపాధ్యక్షులు : సర్వశ్రీ శాన్‌బాగ్, రాజు, బెనర్జీ, బాలకృష్ణ, కాంతారావు, కార్యదర్శి : రాజగోపాల్, సంయుక్తకార్యదర్శి : శ్రీ బి. జగన్నాథరావు. కోశాధికారి : శ్రీ జగన్‌మోహన్, కెప్టెన్ : శ్రీ బి. ఆర్. పటేల్.

ఈ సందర్భములో జిల్లాలోని అన్ని క్రికెట్ సంస్థలనుండి (టీములనుండి (ఆంధ్ర జింఖానా (గ్రౌండ్స్) విజయవాడకు 7-11-63 ఉదయము తమ ఆటగాళ్లను పంపవలసినదిగా కోరడమైనది. వివరాలకు : కార్యదర్శి, క్రిష్ణాజిల్లా క్రికెట్ సంఘం, 23-8-11 అదిశేషయ్యవీధి. సత్యనారాయణపురం, విజయవాడ 3-కు వ్రాయవలెను.

సింగరేణిగనుల్లో కార్మిక తగాదా

రాజీ కృషి విఫలం

హైదరాబాద్, నవంబరు 7: సింగరేణిగనుల యజమానులు, కార్మికులమధ్య తగాదా పరిష్కారయత్నము విఫలమైనట్లు తెలుస్తున్నది. లాభాల పంపిణీ, బోనసు విషయంలో తగాదా వచ్చింది. రాజీ ఉద్యోగి సూచించిన మధ్యవర్తిపరిష్కారమునకు యూనియన్ అంగీకరించిందిగాని యజమానులు అంగీకరించలేదు. రాజీయత్నము విఫలమైనట్లు రాజీఉద్యోగి గత వారం చీఫ్‌లేబరు కమిషనర్‌కు నివేదించారు.

కరవు భత్యం హెచ్చించాలి

యన్. జి. ఓల కోర్కె

హైదరాబాద్, నవంబర్ 7: జంట నగరాల్లోని నాన్ గెజిటెడ్ ఉద్యోగులు నిన్న సాయంత్రము తమ కోర్కెలను పరిష్కరించవలసిన అవసరాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చే నిమిత్తము ప్రతాప్ గిరిజీ కోటిలో సభచేసి 'కోర్కెల దినము' జరిపారు.

కరవు భత్యమును మరో రు 10 లు హెచ్చించాలనేది వారి కోర్కెలలో ప్రధానమైనదిగావుంది. సభకు రాష్ట్రీ యన్. జి. ఓల సంఘం అధ్యక్షుడు శ్రీ వి. శ్రీరాములు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు బి. ఎస్. మహదేవ్‌సింగ్, డా. రాజ్ బహదూర్‌గౌడ్, భవానీప్రసాద్, కె. వి. యోగేంద్రరావు ఉపన్యసించారు.

శ్రీ శ్రీరాములు అధ్యక్షోపన్యాసములో ఉద్యోగుల కోర్కెలను మన్నించి వెంటనే కరవు భత్యమును హెచ్చించాలని, జీతాల్లో సచివాలయం సిబ్బందికీ, ఇతర సిబ్బందికీ మధ్యవున్న అంతరాన్ని తొలగించాలని కోరారు.

'శలవు బోనసు' పథకమును ప్రవేశపెట్టి, నాల్గవ తరగతి ఉద్యోగులచే ఇళ్లవద్ద పని చేయించే పద్ధతిని మాన్పించాలన్నారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ॥ 7 : మ॥ 1.50 ; సా॥ 7 ; ఆంగ్లంలో వార్తలు : ఉ॥ 8 ; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

ఆదివారం నవంబరు 10

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-45 (విజయవాడనుండిరిలే) 6-55సూక్తిముక్తావళి 7-15 (విజయవాడనుండి రిలే) 7-30 లమరవాణి 7-45 మల్లికార్జున మన్సూర్: ఖయాల్ 8-15 దేశభక్తిగీతాలు 8-30 బి వరె 9-00 బచ్చోంకేలియే 9-30 బివరె.

మ॥ 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి 1-40 హిం. వా. 2-00 ప్రదేశ్ సుగం సంగీత్ 2-10 ఉ. వా. 2-20 బాలవినోదం 3-30 (మద్రాస్‌నుండి రిలే.)

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-20 నగరవాణి 7-15 సీనియకవిత 7-30 బివరె 8-45 (వసంగం (ఉర్దూ) 8-55 ఢిల్లీ వరె 9-15 ఉ.వా.9-30 బి వరె 10-35 బి వరె 11-00 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

కడప

252.1 మీ (1190 కిలోహెర్జ్)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

(హైదరాబాద్ మాత్రమే)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరె 7-45 ప్రసార సమాప్తి.

(60.02 మీటర్లు)

8-00 ఎ వరె 8-30 రేడియో సంగీత్ సమ్మేళన్ 10-00 ఆంధ్ర వాగ్గేయకారుల చరిత్రము; రచన: బి. రజనీకాంతరావు.

(42.02 మీటర్లు)

మ॥ 12-30 ఎ వరె 2-10 డి. కె. పట్టమ్మాల్ 2-20 ఎ వరె.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వరె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-30 రేడియో సంగీత్ సమ్మేళన్ 8-55 ఎ వరె 9-30 (బెంగుళూరునుండి రిలే) 11-00 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని 6-55 సూక్తి ముక్తావళి 7-15 సంగీత శిక్షణ 7-30 (హైదరాబాద్‌నుండి రిలే) 7-45 సుబద్ధ సంగీత్ 8-15 దేశభక్తిగేయాలు 8-30 (హైదరాబాద్‌నుండి రిలే).

మ॥ 12-30 వార్తావాహిని 12-40 పాకాల సావిత్రిదేవి 1-00 (హైదరాబాద్ నుండి రిలే) 1-40 హిం. వా. 3-30 (మద్రాస్‌నుండి రిలే).

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 (హిం. వా. 6-15 నేటి విశేషం 6-20 (గ్రామస్థుల కార్యక్రమము 7-30 (హైదరాబాద్‌నుండి రిలే) 8-55 ఢిల్లీ వరె 9-15 భారతదేశం చెప్పాళాలము 9-25 ఈ వెలపాట 9-30 రేడియో సంగీత్ సమ్మేళన్ 10-35 రేడియో సంగీత్ సమ్మేళన్ 11-00 ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది పొద్దలగిలో 7-00 అరుల్ వాక్కు 7-05 ఈ మాసపుపాట 7-15 త. వా. 7-30 చిత్రగానం 8-30 రేడియో సంగీత్ సమ్మేళన్ (హైదరాబాద్‌నుండి రిలే).

మ॥ 12-30 కీర్తనమాల 1-00 హిందూస్థానీ సంగీతం 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2-00 త. వా. 2-10 నమితి 2-25 ఎస్. కమల 3-30 బి వరె.

సా॥ 5-30పట్టమడై సుందరంలయ్యర్ 6-05 ప్రాతీయ కెయిదిగల్ 6-15 కెయిది కుదిప్పుగల్ 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-15 త. వా. 7-30 బి వరె 8-30 ఢిల్లీనుండి రిలే 9-00 కమలా ఆశ్చర్యమ : వీణ 9-30 (బెంగుళూరునుండి రిలే) 11-00 ప్రసారసమాప్తి.

మద్రాస్ (బి)

(211.3 మీ, 60.98 మీ.)

ఉ॥ 6-45 ఎ వరె 7-15 సంగీత మంజరి 7-30 జి. వైదేహి 8-30 ఎ వరె.

(211.3 మీ. 41.90 మీ)

మ॥ 10-45 ఆటవిడుపు 11-30 కళారంగం 12-40 హామశే 12-30 (తిరుచ్చినుండి రిలే) 1-00 వాద్యగోష్ఠి 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 పాసమంజరి పిల్లలకు 3-30 రేడియో సంగీత్ సమ్మేళన్.

(211.3 మీ, 60.98 మీ.)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వరె 6-20 వాణాసరణసూచన, 6-35 శ్రోతలుకోరిన పాటలు 7-15 పట్టమడై సుందరం ఆయర్ 7-30 రేడియో సంగీత్ సమ్మేళన్ 8-55 ఢిల్లీ వరె 9-45 పాశ్చాత్య సంగీతం 10-35 ప్రసార సమాప్తి.

16 మంది పంజాబు కాంగ్రెస్ శాసనసభ్యుల రాజీనామా

వేరే ప్రతిపక్షంగా వ్యవహరించ నిర్ణయం: రాజీనామా లేఖ త్వరలో ప్రకటన

చండిగఢ్, నవంబరు 7: పంజాబ్ విధానసభ కాంగ్రెసు పక్ష సభ్యులు 12 గురు, పరిషత్తు సభ్యులు 4 గురు, కాంగ్రెసు నుంచి ఒకేసారి రాజీనామా చేశారు. కాంగ్రెసు అధ్యక్షునికి, ప్రధాన మంత్రికి తమ రాజీనామా లేఖను సంయుక్తంగా పంపాలని నిశ్చయించారు. త్వరలో ఈ లేఖ పూర్తిపాఠాన్ని, 16 గురి పేర్లు పత్రికలకు విడుదల చేస్తామని వారి ప్రతినిధి ఒకరు తెలిపారు.

క్రమశిక్షణ ఉల్లంఘించినందుకు పంజాబీ ఇవ్వాలని తాఖీదులు పంపడంతో అధికారవర్గానికి వ్యతిరేకవర్గం వారికి విభేదాలు ఎక్కువయాయి. ఈ 16 గురిలో ఒకరయిన శ్రీ రాంప్యారా ఇదివరకే పార్టీనుంచి 5 ఏండ్ల పాటు బహిష్కరించబడ్డారు. అధిష్ఠానవర్గం ఆయన అప్పీలును విచారిస్తున్నది. ఇంకో 4 గురికై తాఖీదులు పంపారు.

ముఖ్యమంత్రి కైరాన్‌ను, రాష్ట్రపరిపాలనాధికారవర్గాన్ని సమర్థించడం ఇక చాలా కష్టమని అనితిమూలంగా నిజం మరుగునపడిపోతున్నదని శ్రీ కన్వల్‌లాల్‌శర్మ విలేకరులకు చెప్పారు.

ముఖ్యమంత్రిపై ఆరోపణం గురించిన న్యాయవిచారణలో ఎలా కలిసికట్టుగా వాదించారో తేల్చేందుకు కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల ఐక్యసంఘటన కార్యవర్గం నేడు సమావేశమై చర్చించింది. మాస్టర్ తారా సింగ్‌కూడా పాల్గొన్నారు. నిధిసేకరణ, ఆరోపణలకు ఆధారంగా సాక్ష్యం సమకూర్చడం, ఈ సమావేశంలో పరిశీలించామని శ్రీ దేవీలాల్ చెప్పారు. న్యాయ సలహా సంఘంకూడా నేరే సమావేశం జరిపింది.

నేడు రాజీనామాచేసిన 16 గురు శాసన సభలోను బయటకూడా నేరే ప్రతిపక్షంగా వ్యవహరించ నిశ్చయించారు. పాతకాంగ్రెసు వాదులను ఆహ్వానించదలచారు.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, నవంబర్ 7: ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ డి. ఎస్. రెడ్డి, అమెరికన్ సాంస్కృతిక కేంద్రము ప్రజాసంబంధాల ఉద్యోగి శ్రీ డొనాల్డు ఇ. మార్యూస్, వారి భార్య గవర్నరును కలుసుకున్నారు.

కృష్ణాజిల్లా కాంగ్రెసు వ్యవహారాలు

పి. సి. సి. అధ్యక్షునితో ఉభయవర్గాల చర్చలు

బందరు, నవంబరు 5: కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో అల్లరి అనంతరం ఉభయవర్గాలవారు మంటశాలలో నిశ్శబ్దం నెలకొనియున్న ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారిని కలుసుకొని సమావేశములు కొనసాగించారు. శ్రీయుతులు మరుపిళ్ల చిట్టి, చెన్నుపాటి రామకోటయ్యగారు, మండలి వెంకట కృష్ణారావు, శ్రీ పిన్నింటి ప

భారత్‌లో జెక్ పెట్టుబడి

23.75 కోట్ల వాగ్దానం

న్యూఢిల్లీ, నవంబరు 7: చతుర్థ పంచవర్ష ప్రణాళికలో భారతదేశ శ్రామిక పథకాల అమలుకు కోట్ల డాలర్లు (23 కోట్ల [illegible] రూపాయలు) ఇవ్వదలచినట్లు జెక్ [illegible] విదేశాంగ మంత్రి శ్రీ ఎఫ్. హాబాజ్ నేడు వెల్లడించారు. ఈ పథకపు మొత్తం కలుపుకొని పెరగవచ్చని కూడా ఆయన అన్నారు.

ఇవాళ భారత జెక్స్లొవేకియాలు కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందంపై సంతకాలుచేసిన తరువాత భారత అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ నరూభాయ్‌షా కూట్నీతోటా, జెకొస్లొవేకియా ఇవ్వదలచినట్లు ఏమొత్తాన్ని 10 కోట్ల డాలర్లకూ పెంచాలని భారత ప్రభుత్వం అడిగినట్లు చెప్పారు. ఈ అభ్యర్థనను జెకొస్లొవేకియా సానుభూతితో పరిశీలించగలదని జెక్ విదేశాంగమంత్రి వాగ్దానం చేశారు.

ఉభయప్రభుత్వాలు ఇచ్చిపుచ్చుకున్న పత్రాల ప్రకారం, ఈ కొత్త పరపతి సౌకర్యాన్ని గుర్తించి వచ్చే 6 నెలల్లో సంప్రదింపులు జరుగుతాయి.

రాంచీలోని హెవీఎంజినీరింగ్ కర్మాగారం విస్తరణకు, రామచంద్రపురంలోని భారీవిద్యుత్ పరికరాల ఫ్యాక్టరీకి ఈ పరపతి విషయం కావచ్చునని తెలుస్తోంది.

బర్మాప్రధానిపై హత్యాప్రయత్నం జరగలేదు

రంగూన్, నవంబర్ 7: బర్మా ప్రధాని నీవిన్‌పై అక్టోబర్ 26 న సోథాడాపై హత్యాప్రయత్నం జరిగినదంటూ బాంకాక్ నుంచి అందిన ధృవపడని వార్తలను అధికార వర్గాలు అపహాస్య ధోరణిలో ఖండించారు.

కెరెన్, కచిన్ తిరుగుబాటుదార్ల ప్రతినిధి వర్గంతో రాజీ సంప్రదింపులు జరుపుతూ శ్రీ నీవిన్ అప్పుడు రంగూన్‌లోనే ఉన్నారని, ఇది దుర్బుద్ధితో ప్యాపించవేసిన వార్తలేనని అధికారవర్గాలు వ్యాఖ్యానించాయి.



వియత్నాంలో టీన్‌జన్: ప్రభుత్వం పదవిమైనట్లు తెలుసుకొనగానే స్పైగన్ నగరవీధులలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. తిరుగుబాటుచేసిన సైనికులను చూచి ప్రజలు ఉత్సాహంగా కేకలువేశారు. ...యు. పి. ఐ.]

శాంతిసాధనకు భారత్ నేపాల్‌ల సమైక్యకృషి

రాష్ట్రపతిరాధాకృష్ణ అభిభాషణ: భారతతో స్నేహ సంబంధాలు పటిష్టంకావాలని మహేంద్ర ఆకాంక్ష

ఖట్మాండూ, నవంబరు 8: ప్రగతి సాధనకు అత్యంతావశ్యకమైన శాంతినిగురించి నేపాల్, భారతదేశాలు సమైక్యంగా కృషి చేస్తున్నాయని రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్, నేపాల్ రాజదంపతుల గౌరవార్థం నిన్న యిక్కడ యిచ్చిన విందులో విశదం చేశారు.

ఈసందర్భంలో రాజమహేంద్ర మాట్లాడుతూ యీ ఉభయదేశాల మధ్య స్నేహసంబంధాలు మరింత పటిష్టమైనందుకు" హర్షం వెలిబుచ్చారు. భారత్, నేపాల్ ప్రజలు, ప్రభుత్వాలు కొనసాగించేకృషి ఫలితంగా యీ ఉభయ దేశాల సాంస్కృతిక, వాణిజ్యసంబంధాలుదృఢతరం కాగలవనిఆశిస్తున్నా నన్నారు.

భారతశాంతి, సుఖాలకు అభ్యున్నతికి, నేపాల్ పౌరుల శుభాకాంక్షలను భారతప్రజలకు అందజేయవలసినదిగా రాజు, రాష్ట్రపతిని అర్థించారు.

డాక్టరేటు ప్రదానం

ఖట్మాండూ, నవంబరు 7: నేపాల్ త్రిభువన్ విశ్వవిద్యాలయము, పదిమంది ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకుండిన పట్టభద్రోత్సవం సభలో రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు సాహిత్యంలో గౌరవ డాక్టరేట్ డిగ్రీ ప్రదానం చేసింది.

ఈ విశ్వవిద్యాలయంనుంచి డాక్టరేటు డిగ్రీ స్వీకరించటానికి డా. రాధాకృష్ణన్ ప్రథములు. ఈ సందర్భంలో త్రిభువన్ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ శ్రీ మహేంద్ర మాట్లాడుతూ డా. రాధాకృష్ణన్‌వంటి మనీషి, ప్రప్రథమంగా యీ గౌరవ డాక్టరేటు బిరుదును స్వీకరించటం, యీ విశ్వవిద్యాలయ భాగ్యమన్నారు.

శీతపూర్‌వద్ద త్రిభువన్ విశ్వవిద్యాలయ నిర్మాణానికి ఉద్దేశించబడిన మైదానంపిద యీ పట్టభద్రోత్సవం ఏర్పాటైంది.

విశ్వవిద్యాలయ సెనేటర్లు తమను అనుసరించిరారా, రాజు మహేంద్ర, రాష్ట్రపతి రాధాకృష్ణన్ వక్క వక్కనే నడిచి వేదికపైకి వెళ్లారు.

ఈ విశ్వవిద్యాలయాన్ని స్థాపించి నాలుగేళ్లు అయినప్పటికీ అది క్రమంగా అభివృద్ధి చెందగలదనే ఆశిస్తున్నానని డా. రాధాకృష్ణన్ వ్యక్తంచేశారు.

హిందూమతముయొక్క ప్రధాన ఆశయాలను ప్రస్తావించి, వాటిలో కొన్ని యీ హిమాలయాల ఛాయల్లో రూపు తొడిగాయని డా. రాధాకృష్ణన్ తెలిపారు.

'మానవుడు, జాతి, అవి ఎంతటి ఉత్కృష్టమైన నైపుణ్యంతోటికీ అశాశ్వతమే. శాశ్వతమైనవి సత్యము, ప్రేమ, లాంటి యీ విలువలు మాత్రమే,' అని డా. రాధాకృష్ణన్ నొక్కివక్కాణించారు.

నేటి ప్రపంచంలో కానవస్తున్న 'వితండవాదాన్ని' ఆయన ఖండించారు.

దీనికి ప్రతిగా సహేతుకము, అధ్యాత్మికము అయిన ఒక జీవితతత్వం నేపాల్‌లో వెల్లివిరిసిందని ఆయన చెప్పారు.

రాజమహేంద్ర మాట్లాడుతూ త్రిభువన్ విశ్వవిద్యాలయంతో సంబంధంవున్న ప్రతి వ్యక్తికీ తమకు బంధువేనన్నారు. భారత రాష్ట్రపతిని అంతర్జాతీయభ్యాగిల రాజకీయనేత్రగాను పండితునిగాను అభివర్ణిస్తూ, అంటి వ్యక్తి, తమ నిశ్వవిద్యాలయ కోవలో చేటంద్వారా తమకెంతో గౌరవాన్ని చేకూర్చారని రాజు అన్నారు. భగవంతునిలో ఆయనకున్న విశ్వాసాన్ని, హిందూమత సిద్ధాంతాలలోపట్ల ఆయనకుగల భక్తిప్రపత్తులను శ్లాఘించకుండా వుండలేనన్నారు.

భారతదేశం కల్పించిన ఆర్థిక తదితర విధాల సహాయంతో త్రిభువన్ విశ్వవిద్యాలయం 320 ఎకరాల స్థలంమీద నిర్మాణం అవుతున్నదని విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ రణధీర్‌సుబ్బా తమ నివేదికలో పేర్కొన్నారు.

భారతదేశం యీ విశ్వవిద్యాలయానికి [illegible] 30 [illegible] సహాయం చేస్తూ [illegible] పక్ష బృందంలో 18 మంది భారతీయ ప్రొఫెసర్లు, రీడర్లు, లెక్చరర్లు ఉన్నారు.

రాష్ట్రపతి పుష్పాంజలి

ఖట్మండు, నవంబరు 5: రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ నేడు నేపాల్‌రాజు త్రిభువన్, మరో నలుగురు జాతీయ వీరుల స్మారక చిహ్నంపై పుష్పగుచ్ఛాన్ని ఉంచారు.

తర్వాత వారు మనహార ఒడ్డునకల గాంధి ఆశ్రమానికి వెళ్లారు. ఆశ్రమాన్ని మహాత్మా గాంధి శిష్యుడైన శ్రీ గుర్జీ పెషర్ నడుపుతున్నారు. ఆశ్రమంలో ఒక పాఠశాల, ఒక వృత్తి శిక్షణా కేంద్రం ఉన్నాయి.

ఆశ్రమంలో 20 నిమిషాల సేపు ఉన్న తర్వాత డా. రాధాకృష్ణన్ దేవాలయాలకు ప్రసిద్ధి చెందిన ప్రాచీన పట్టణం భక్తపూర్‌ను సందర్శించటానికి కారులో వెళ్లారు.

భక్తపూర్ పౌరులు రాష్ట్రపతికి సన్మాన పత్రం సమర్పించారు. రాష్ట్రపతి వారికి కృతజ్ఞత తెల్పారు. భోజన సమయానికి వారు తిరిగి ఖాట్మండును చేరుకున్నారు.

వ్యవసాయోత్పత్తి తగ్గుతున్న కారణం

పార్కర్ సంఘం పరిశీలన: స్వరణ్ సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 7: డా॥ మరియన్ వెస్లీ పార్కర్ అధ్యక్షుడుగా కేంద్ర ప్రభుత్వం నియమించిన వ్యవసాయ పరిశోధన పరిశీలక సంఘం దేశంలో వ్యవసాయోత్పత్తి తగ్గుతున్న కారణాలను గురించి పరిశీలన చేస్తుందని కేంద్ర ఆహార మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నేడు వెల్లడి చేశారు. ఆ సంఘాన్ని ఆ కారణాలనుగూర్చి పరిశీలించవలసిందిగా సర్దార్ స్వరణ్ సింగ్ కోరారు.

ఆహారమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు డా. పార్కర్‌ను, ఆయన సంఘం తాలూకు సభ్యులను కలుసుకున్నారు. వీరితో ఆయన జరిపినచర్చలలో వ్యవసాయమంత్రి డా. రామ్ సుభగ్ సింగ్ గూడా పాల్గొన్నారు.

డా. పార్కర్ సంఘంలో 7 గురు సభ్యులు వున్నారు. వారిలో ముగ్గురు విదేశీ వ్యవసాయ నిపుణులు.

ఈ సంఘం సభ్యులతో మాట్లాడుతూ, వారు సాగించే పరిశీలనను గురించి, ఆ పరిశీలన ఫలితాంశాలనుగురించి తాము ఆత్యంతమైన ఆసక్తిని కల్గివున్నామని, ఈ పరిశీలన ఫలితాల దృష్ట్యా దేశంలో వ్యవసాయోత్పత్తిని అధికతరం చేయడానికి అగుచర్యలు అవలంబించడానికి తాము సిద్ధంగా వున్నామని సర్దార్ స్వరణ్ సింగ్ అన్నారు.

ఈ సంసర్గంలో డా. రామ్‌సుభగ్ సింగ్ గూడా మాట్లాడారు. భారతదేశంలో వ్యవసాయానికి సంబంధించి ఎంత కృషి జరుగుతున్నా, అది రైతులందరూ అందుబాటులోకి రావడంలేదని, ఆ విషయాన్ని గురించి ఈ సంఘం ఏమి చెబుతుందో తెలుసుకోవాలని వున్నదని ఆయన అన్నారు.

"వచ్చే 10 ఏళ్లలోను పాలు 12 కోట్ల టన్నుల చొప్పున వ్యవసాయ పదార్థోత్పత్తి కొనసాగాలని ప్రభుత్వం ఆశిస్తున్నది. అందుకోసం తగు చర్యలను అవలంబించాలని గూడా అనుకుంటున్నది." అన్నారు.

డా॥ పార్కర్ సంఘం దేశంలోని ముఖ్యమైన వ్యవసాయ పరిశోధనకేంద్రాలను, వ్యవసాయ విద్యాకేంద్రాలను దర్శిస్తుంది. డిశంబరు రెండోవారంలో తన నివేదికను సమర్పిస్తుంది.

2003 బహుమతులు!

ఓ టార్చిని కొనండి

ఎవరెడి

టార్చి పోటీలో

నేడే పాల్గొనండి!

చాలా సులభం! ఉషారుగా వుంటుంది!

రూ॥ 35,000/-

2003 బహుమతులలో

ఎంట్రీ ఫారాలు 'ఎవరెడి' తీలర్లందరివద్ద లభిస్తాయి

కడపటి తేది 15 నవంబరు వరకు పొడిగించబడినది

JW1UC 1252

పూంచ్ ప్రజల చేతుల్లో పాకిస్తాన్‌కు పరాభవం

బేటార్ కాలవకు వేరే నీటి ఏర్పాటులో సైన్యం, ప్రజా చూపిన దీక్షాదక్షతలు

న్యూఢిల్లీ, నవంబర్ 7:

బేటార్ కాలవకు నీటిసరఫరా బందుచేసి, పూంచ్ ప్రజలకు ఇబ్బంది కలిగించటానికి పాకిస్తాన్ చేసిన ప్రయత్నాన్ని వమ్ముచేసింది ముఖ్యంగా సైన్యానికి చెందిన ఇంజనీర్ల కౌశలం, స్థానిక ప్రజల స్వేచ్ఛాస్ఫూర్తి మేని అక్కడికి వెళ్లి పరిస్థితి పరికించివచ్చిన పి. టి. ఐ. ప్రత్యేకవిలేఖరి తెల్పుతున్నాడు.

పాకిస్తానీలు ఎత్తయిన కొండపై నుంచి విడవకుండా తీవ్రంగా కాల్పులు జరుపుతున్నప్పటికి లెక్కచేయక సైనిక సిబ్బందీ స్థానిక ప్రజలూ బేటార్ కాలకు నీరు సరఫరా అయేందుకు వేరే ఏర్పాటుచేశారు. రెవెన్యూ అధికారులూ, జమ్మూ కాశ్మీర్ పోలీసులూ వారికి సహాయము, రక్షణా ఇచ్చాయి. 12 గంటలలో వేరే కాల్వ తవ్వివేశారు వారు. దీని జలాధారం భారతదేశంలోనే వుంది.

సైనిక ఇంజనీర్ల సలహాపై జలీనర ఈ కొత్త ఏర్పాటువల్ల పూంచ్ విద్యుత్కర్మాగారానికి కావలసిన నీటికోసం పాకిస్తాన్‌పై ఆధారపడరలసిన అవసరం దాదాపు తప్పిపోయినట్లేనని అంటున్నారు. అదేమో పుర్వస్పటికీ పాకిస్తాన్‌చేసిన పనినిగురించి సింధుజలాల కమీషన్‌లోని భారతీయ ఉద్యోగి దర్యాప్తు చేయటానికి కావలసినంత వ్యవధిమాత్రం వుంటుంది.

భారతీయులువేరే ఏర్పాటుకు జరుపుతున్న కృషిని భగ్నంచేయటానికి పాకిస్తాన్ నీలు ముందుగా రైఫిల్స్‌తో కాల్పులు జరిపారట. ఎవరో జనం లేకపోగా తేలికరకం మరతుపాకులను తెచ్చారట. అయినా మనవాళ్లు దీక్షతో, దక్షతతో తమపని కొనసాగించారట.

పూంచ్‌లోయలో ఆర్థిక కార్యకలాపాలకు విఘ్నం కలిగించి, ప్రజలో భీతావహం కలిగించటమే పాకిస్తాన్ ఉద్దేశమైనట్లుంది, కాని అదేమీ జరగకపోగా ప్రజలలో పాకిస్తాన్ అంటే మరింత ప్రాటికూల్యం, వారిచర్యలను ఎదుర్కోవాలన్న దృఢసంకల్పం కలిగిందనీ స్థానికాధికారులు అన్నారు.

కొత్తకాలవ తవ్వాక గత మంగళవారం సైనిక ఉన్నతోద్యోగులు [illegible] వచ్చినప్పుడు స్థానికప్రజలు 300 మంది మహోత్సాహంతో హిందూస్తాన్ జిందాబాద్, జవహర్‌లాల్ జిందాబాద్, భారత్ పాక్ జిందాబాద్ అని నినాదాలుచేస్తూ వారికి స్వాగతమిచ్చారుమే ఇందుకు నిదర్శనమని వారు పేర్కొన్నారు.

పూంచ్‌లోయ ఆర్థికాభివృద్ధిమాట కీర్తి, కీర్తి పాకిస్తాన్ ఇటువంటివేమలు చేస్తున్నదని పూంచ్ పౌరుల అభిప్రాయం.

అమ్మకంపన్నుపై ఎక్సయిజ్ సుంకం విధింపు

రాష్ట్రాల ఆర్థికమంత్రుల తిరస్కారం: పొదుపు మొత్తంద్వారా రాష్ట్రాల ఆదాయం పెరిగే సూచన

న్యూఢిల్లీ, నవంబరు 7: వివిధ రాష్ట్రాలలో చిన్న మొత్తాల పొదుపుపథకం క్రింద వసూలైన నిధులలో మూడింట రెండు వంతులు వాటికే ఇచ్చివేయబడగలవని. అభ్యవసరపరిస్థితి ప్రకటనరుముందు అమలులో వున్న పరిమితి ఇక అమలులోవుండదనీ నేడిక్కడ రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశంలో కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రకటించారు.

శ్రీ కృష్ణమాచారి వెంకటసుబ్బయ్య రాష్ట్రాల ఆర్థికమంత్రులందరూ హర్షం వెలిబుచ్చారు.

భూమిశిస్తు చెల్లింపుదారులు, అమ్మకంపన్ను అధికారులపై పేర్లు నమోదుచేసుకొన్న వర్తకులు, రాబడిపన్ను చెల్లించని పట్టణ ఆస్తిదారులు—వీరికి నిర్బంధ పొదుపు పథకం మినహాయించడంలో చిన్న మొత్తాల పొదుపు ఉద్యమానికి కొత్తబలం చేకూరింది. అందుచేత టి. టి. కే ప్రకటన ఫలితంగా, పూర్వపరిమితి రద్దుమూలంగా రాష్ట్రాలకు ఎక్కువమొత్తాలు లభించగలవు.

అత్యవసరపరిస్థితికి ముందు రాష్ట్రాలూ, కేంద్రమూ చిన్నమొత్తాల పొదుపు నికర వసూళ్ళను మూడుగా భాగించి, రెండుభాగాలు రాష్ట్రాలు, ఒకభాగం కేంద్రము తీసుకొనేవి. కాని అత్యవసరపరిస్థితి ప్రకటన పిమ్మట రాష్ట్రం వాటాపై పరిమితిపెట్టారు. ఇప్పుడు ఆ పరిమితి తొలగించారు. చిన్న మొత్తాలపొదుపు అభివృద్ధి గతి ఈ విధంగా సంరక్షించబడగలదని అంటున్నారు.

ఈ సమావేశంలో చాలావిషయాలు చర్చకు వచ్చినవి.

ఆర్థికాభ్యుదయానికి త్వరితం చెయ్యడం గురించి అమ్మకంపన్నుకు. వ్యవసాయాదాయపన్నుకు, సంపన్నుల ఆస్తులకు సంబంధించిన సమస్యలు గురించి, నీటిపారుదల విద్యుచ్ఛక్తి కార్యక్రమాలపై పెట్టుబడులనుంచి ఎక్కువ ఫలితాలు సాధించడం గురించి, దనికులు కాని వారి సాంఘిక భద్రతగురించి ఈ సమావేశంలో చర్చించారు.

అమ్మకంపన్నుబదులు ఎక్సయిజ్ సుంకం

కొన్ని సందర్భాలపై అమ్మకంపన్ను బదులు ఎక్సయిజ్ సుంకం [illegible] రాష్ట్రాల ఆర్థికమంత్రులలో [illegible] అంగీకారప్రదంకాలేదు. కొన్ని వస్తువులపై, సరుకులపై కేంద్రప్రభుత్వం ఎక్సయిజ్ సుంకం విధించి, నిర్ణయపన్ను బదులు దీనిని రాష్ట్రాలకు పంచడం ఇందుకు మంచిదని వర్తకులుసమాధాన చెప్పివున్నది.

అమ్మకంపన్నుద్వారా వసూళ్లు ఎప్పుడూ ఒకేవిధంగా వుండక, హెచ్చుతుకు అవకాశం వున్నందువల్లను, తృతీయ పంచవర్ష ప్రణాళికకు, ఆపిమ్మట ప్రణాళికలకుకూడా హెచ్చు నిధులు విధిగా అవసరమై వున్నందుకను కేంద్రం ప్రతిపాదనకు సమ్మతించడం సాధ్యం కాదు రాష్ట్రాల ఆర్థికమంత్రులు వాదించినట్లు తెలుస్తున్నది.

వివిధ రాష్ట్రాలలో ఒకేవిధమైన అమ్మకంపన్ను గురించికూడా సభవారు చర్చించారు.

ఒకేపద్ధతి అమలుకు శక్తివంచన లేకుండా పాటుపడగలమని, అయితే సాధించగలమని హామీ మాత్రం సాధ్యంకాదని రాష్ట్రాల ఆర్థిక మంత్రులు చెప్పినారట. కొన్నిరాష్ట్రాలు మరికొన్నిటికంటె ఎక్కువగా అభివృద్ధి చెంది వున్నందువల్లను, అవ్వటి ప్రజలు ఎక్కువ పన్ను చెల్లించగలస్థితిలో వున్నందువల్లను, ఇతరులు ఆస్థితిలో లేనందువల్లను ఒకేరీతి అమలు సాధ్యంకాక పోవచ్చునని వారు వివరం చేసినట్లుకూడా తెలుస్తున్నది.

ఋణ సేకరణ

కేంద్రం, నిరుటివలె, తనకూ రాష్ట్రాలకూ కలిపి ప్రజలనుంచి ఋణం సేకరించవలెనా, లేక కేంద్రమూ, రాష్ట్రాలూ విడివిడిగా ఋణాలు సేకరించాలా అన్న విషయమైకూడా చర్చించారు.

మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, గుజరాత్ వంటి అభ్యుదయ రాష్ట్రాల ఆర్థికమంత్రులు రాష్ట్రాలు స్వయంగా ఋణాలు సేకరిస్తేనే మంచిదన్నారు. వెనుకబడిన రాష్ట్రాలకు చెందిన కొందరు మంత్రులుమాత్రం సమష్టి ఋణాలు మంచిదన్నారట.

తృతీయ ప్రణాళికకు నిధులు

తృతీయ ప్రణాళికకు అదనపు నిధులు సమకూర్చుకొనడం గురించి కొంతతడవు చర్చించారు.

పెక్కు కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలి అంటే ఎక్కువనిధులు సంపాదించుకోవలసిన అగత్యంగురించి కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి విశదపరిచారు. అధికనిధుల సంపాదన మూలంగా నిత్యజీవిత వసరవస్తువుల ధరలు పెరిగిపోకుండా జాగ్రత్త పడవలసిందని రాష్ట్రాల ఆర్థిక మంత్రులను కేంద్రమంత్రి కోరినారట.

శుక్రవారంనాడు జాతీయ అభివృద్ధి మండలి సమావేశం జరిగినప్పుడు ఈ సమస్యపై మరింత విపులంగా చర్చిస్తారు.

ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులన్నీ ఇందా మంత్రిప్రయోజనాలు కలుగడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇనమిత్రమైన ప్రతిపాదనలు చెయ్యవున్నవి. వీటిపరిశీలనకు రచనాత్మకంగానే వుంటారు. ఈ మధ్యకాలంలో [illegible] విద్యుచ్ఛక్తి, నిన్నటియేడ కొత్త పథకాలు విధించినట్లు తెలుస్తున్నది.

పాడిపంట భద్రత కార్యక్రమాలు గురించి శ్రీ కృష్ణమాచారి ప్రస్తావించి, ఇప్పుడు కాని, వచ్చేసంవత్సరంకాని ప్రభుత్వోద్యోగులు

కృష్ణా

మీతాయిలు ఇచ్చి పిల్లలను [illegible] పెట్టండి

పరిశుభ్రమైన దినుకు గానుగ ఆవిరి శక్తిగల పరిపూర్ణమైన ఆరోగ్యసూత్రాల ననుసరించి తయారుచేయబడిన కృష్ణా మిఠాయిలు.

పిల్లలు గంతేస్తారు!

పెద్దలు ఆదరిస్తారు!!

KCP

ఉత్పత్తిదారులు:

ది కె. సి. పి. లిమిటెడ్

38, మౌంట్ రోడ్, మద్రాసు-6

23 SA



డనలప్

ప్రతి మైలుకు తక్కువ ఖర్చు

DGC-17A TB



భారతీయ

హస్తకళాఖండాలు

... పండుగ సమయాలలో బహుమతిగా ఇవ్వడానికి సన్నోలకాల వస్తువులు ... అత్యుత్తమమైన పనితనముతో తయారైన నగలతో అలంకరించిన దుస్తులు ... అందాలను చిందే వెండి నగిషీపని ... లోహములో చేయబడిన కళాఖండాలు ... వెండితాపిన, బంగారు మలామా చేసిన రాగి, ఇత్తడి వస్తువులు ... దంతపు నగిషీ సామాను ... సహజ సుగంధమును వెదజల్లే మంచి గంధపు వస్తువులు ... కళాత్మకమైన కొమ్ముసామానులు. అక్రోటు కర్రసామానులు ... అసంఖ్యాకమైన నమూనాలతో, వివిధ ఆకృతులలో చేయబడిన కన్నులకింపైన జయపూర్ నీలి, ఢిల్లీ నలుపు లేక ఖుర్జా మృణ్మయ పాత్రలు ... ఇవన్నీ ఒకతరమ నుండి మరియొక తరానికి ... అందించబడిన కళాకౌశలములో ... తయారైన కళాఖండాలు.

ఆల్ ఇండియా హెండిక్రాఫ్ట్స్ బోర్డ్, పరిశ్రమల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వము

DA 63 304

రేపటి పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ అధిక కార్తిక బహుళ నవమి

1963 సం॥ నవంబరు 9 శనివారం శ॥ నవమి రా. 12-32; మఘ శ. 2-24; వర్జ్యం ప. 3-50 ల 5-30 కు.

బ॥ దశమి నవంబరు 10 ఆదివారం ఆ॥ దశమి రా. 1-35; పూర్వఫల్గుణి శ. 6-5; వర్జ్యం ప. 12-58 ల 2-41 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వెరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృతు సం॥ అధిక కార్తిక బహుళ నవమి శనివారం

రాష్ట్రపతి నేపాల్ యాత్ర

భారత నేపాల్ దేశాల మధ్య వెనుకటి అభిప్రాయ భేదాలన్నీ సమసిపోయి, పరస్పర స్నేహాభివృద్ధికి దృఢమైన బుణాది ఏర్పడడం వల్ల, రెండు నెలల క్రితం భారత్ లో నేపాల్ రాజదంపతుల పర్యటన వలెనే ఇప్పుడు నేపాల్‌లో రాష్ట్రపతి రాధాకృష్ణన్ పర్యటన సంపూర్ణంగా జయప్రదం అయిందంటే ఆశ్చర్యం లేదు. భారత - నేపాలీ దేశాలు భౌగోళికంగా నేగాక సాంస్కృతికంగా, మతవిషయకంగా, చారిత్రకంగా కూడా ఒక్కటిగా పెనవేసుకునిఉన్న దేశాలు. వీనికితోడు వీటి రెండింటి లక్ష్యాలు కూడా ఒక్కటే. ఈ అనాభావ సంబంధాన్ని బలపరంగా త్రెంచడానికి జరిగిన ప్రయత్నాలను నేపాలీలు ధైర్యంగా ఎదుర్కొని, అపోహలవల్ల కలిగిన పొరపొచ్చాలను నర్దుబాటుచేసుకోగలగటం సంతోషకరం.

ఖాట్మాండునగరం యావత్తు కదలివచ్చి రాష్ట్రపతికి అఖండ స్వాగతమివ్వడం, దారిపొడవునా లక్షలాది ప్రజలు బారులుతీర్చి జయ, జయ నినాదాలు చేయడం రాష్ట్రపతిఎడ నేపాలీ ప్రజలు గౌరవ ప్రపత్తులకేగాక, నేపాలీ మంత్రి డా. సింగ్ అన్నట్లు భారత ప్రజలపట్ల ఇప్పుడు క్రమాభివృద్ధి చెందుతున్న వారి స్నేహానురాగాలకు ప్రత్యక్ష నిదర్శనం. రాష్ట్రపతి ప్రస్తుత పర్యటన ఫలితంగా ఈ స్నేహం, అనురాగం పరిణతి దృఢతరమవుతా యనడంలో సందేహంలేదు.

నేపాల్ చిన్న దేశమే అయినా, రెండు పెద్దరాజ్యాల మధ్య భౌగోళికంగా దాని ఉనికి యొక్క ప్రాధాన్యం భారత్‌కు బాగా తెలుసు అది సర్వస్వాతంత్ర్యమై ఉంటూపురోభివృద్ధి సాధించడం నేపాలీలకు ఎంత అవసరమో భారత్‌కు కూడా అంతఅవసరమే కనుకనే, నేపాల్ స్వాతంత్ర్యానికి ఎట్టి విఘాతం కలుగకుండా రక్షణ సమకూర్చే ఒప్పందం కుదుర్చుకున్నది. ఆర్థికంగా కూడా నేపాల్ అభివృద్ధికి ఎంతో తోడ్పడుతోంది. ప్రస్తుతం నేపాల్‌లో 105 అభివృద్ధి కార్యక్రమాలకు భారతదేశం ఆర్థిక సహాయం చేస్తూ, త్రిభువన రాజపథ లాంటి ప్రధానమైన రోడ్లనిర్మాణానికేగాక, త్రిశూలీ జలవిద్యుత్ పథకం వంటి ముఖ్యమైన ప్రాజెక్టులను కూడా తీర్చిదిద్దింది. నేపాల్ అభివృద్ధికి ఇస్తామని హామీ ఇచ్చిన సహాయం దాదాపు 29½ కోట్లన్నదంటే; భారత సహాయం ఎంతటి భారీ ప్రమాణంలో ఉన్నదీ అర్థంచేసుకోవచ్చు.

ఈ సహాయానికి ప్రతిఫలంగా భారత్ కోరుతున్నది నేపాల్ మైత్రి, నేపాల్ పురోభివృద్ధితప్ప మరేమీ లేదు. తన కనిష్టసోదరునిగా ఎంచి నేపాల్‌కు భారతదేశం చేస్తున్న ఈ స్వార్థరహిత సహాయాన్ని నేపాలీలు అర్థం చేసుకున్నట్లయితే అదే చాలు; నేపాల్ ఇంకా ఎంతో అభివృద్ధి కావలసి ఉంది. అందుకు భారతదేశం కావలసిన సహాయం సమకూర్చగలదని రాష్ట్రపతి హామీ ఇచ్చారు. ఆ సహాయాన్ని స్వీకరించి స్వతంత్రంగా పురోగమిస్తూ భారత్‌తో స్నేహసంబంధాల అభివృద్ధికి ఇతోధికంగా కృషి చేయడం నేపాలీల వంతు.

గుణదేవయాతో చెస్టర్ బౌల్స్ చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 6: భారత్‌లోని అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్ విదేశాంగ శాఖ కార్యాలయంలో కామన్వెల్త్ వ్యవహారాల కార్యదర్శి శ్రీ వై. డి. గుణదేవయాను కలుసుకున్నారు.

రాయబారి నవంబరు 10 వ తేదీన వాషింగ్టన్‌కు వెళ్ళనున్నారు. అమెరికాలో వారు రెండు వారాలు గడిపి వస్తారు. ఈ పర్యటనకు సంబంధించిన విషయాలను ఉభయులు కలిసి చర్చించినట్లు తెలుస్తున్నది.

అమెరికా అధ్యక్షపదవి: రాక్‌ఫెల్లర్ నిర్ణయం

న్యూయార్కు, నవంబరు 7: 1964 లో అమెరికా అధ్యక్షపదవికి జరిగే ఎన్నికలలో తాను రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వాన్ని సాధించడానికి నిశ్చయించుకున్నట్లు న్యూయార్కు గవర్నరు శ్రీ నెల్సన్ రాక్‌ఫెల్లర్ నేడు టెలివిజన్ గోష్ఠిలో తెలియజేశారు.

న్యూఢిల్లీ, నవంబర్ 7: జీవిత భీమా సంస్థ త్వరలో సర్వసాధారణ భీమావ్యాపారాన్నికూడా చేపట్టవచ్చునని తెలుస్తున్నది. ప్రస్తుతం సంస్థ జీవితభీమా వ్యాపారాన్ని మాత్రం చేస్తున్నది.

గౌతమబుద్ధుని పరినిర్వాణ స్థూపం

పునర్నిర్మాణానికి ఆర్షశాఖ సన్నాహం

న్యూఢిల్లీ, నవంబర్ 5: ఉత్తరప్రదేశ్‌లోని దేవరియాజిల్లాలో కసియాలోవున్న గౌతమబుద్ధుని పరినిర్వాణ స్థూపం అక్టోబర్‌నెలలో వర్షాలవల్ల, ఇంకా ఇతర కారణాలవల్ల, పడిపోయింది. ఇప్పుడు దానిని భారత ఆర్షశాఖవారు పునర్నిర్మిస్తున్నారు.

ఈ స్థూపం పడిపోవడం భారతదేశంలో బౌద్ధులకేగాక, ఇతరదేశాలలోని బౌద్ధులకు గూడా ఆందోళన కల్గించింది.

గౌతమబుద్ధుడు మహా పరినిర్వాణం చెందిన ఈ ప్రదేశంలో 1927 లో ఈ స్థూపం నిర్మించబడింది. ఇందుకు అయిన 18 వేల రూపాయల ఖర్చును బర్మా వాసి ప్రముఖ శ్రీ పాక్యు దానంగా ఇచ్చారు. తర్వాత మరో 11 వేల రూపాయలు పెట్టి ఆ స్థూపానికి ఆయనే అలంకారాలు, అవీ చేయించారు

ఇప్పుడు ఈ స్థూపం పడిపోకముందు ఎట్లావున్నదో, అట్లా దానిని నిర్మించడానికి ఆర్షశాఖవారు సంకల్పించారు.

దేశమంతటికీ ఏకసెకండరీ విద్య

సెకండరీ ఉపాధ్యాయుల ఫెడరేషన్ ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 6: సెకండరీ విద్యావిధానం దేశం అంతటా ఒక్కమాదిరిగా ఉండాలనే సూచనను అఖిలభారత సెకండరీ ఉపాధ్యాయుల ఫెడరేషన్ ఆమోదించింది.

అది అమలు చేయటానికిముందు విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘంవంటి దానిని సెకండరీ విద్యకుకూడా ఏర్పరచటం అవసరమనీ ఆ సంఘం ఈ విధానం అమలును సమన్వయిస్తూ పర్యవేక్షిస్తూ ఉండాలనీ ఈ ఫెడరేషన్ సూచించింది.

సెకండరీవిద్య 12 ఏండ్లు వుండాలనే ప్రతిపాదననుకూడా ఫెడరేషన్ ఆమోదించింది. ఆ రీత్యా ఈ విద్య కేవలం విశ్వవిద్యాలయాలకు విద్యార్థులను తయారు చేసే పూర్వరంగంగా వుండిపోక ఒక సమగ్ర స్వరూపం పొందగలదని ఫెడరేషన్ అభిప్రాయపడింది.

వచ్చే వారానికల్లా రష్యాలో భారత్ బనానాపళ్లు

మాస్కో, నవంబర్ 6: వచ్చే వారంలోగా రష్యాలో ప్రజలు భారత్‌దేశం బనానాలను రుచి చూస్తారు. "బొంబాయికి కౌలా" అనే మేరిరకం బనానాపళ్లు అప్పటికి రష్యా చేరుకుంటాయి. భారతదేశం రష్యాకు బనానాలను ఎగుమతిచేయడం ఇదే మొదలు.

భారత్ ఏ నాడూ స్నేహం చూపలేదు

పాక్ అధ్యక్షుడు అయూబ్ నింద: తూర్పు పాకిస్తాన్ రక్షణపై ప్రస్తావన

ఢాకా, నవంబరు 8: భారతదేశం పాకిస్తాన్‌పట్ల ఎన్నడూ ఎట్టి స్నేహం చూపలేదనీ, ఎల్లప్పుడూ పాకిస్తానును దోపిడీ చేయటానికే తరుముతున్నదనీ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ అన్నారు.

భారత్ పాకిస్తాన్‌మధ్య సంబంధాలు ఈమధ్య మరీ దిగజారిపోయాయిగదా, రెండింటికీ సాయుధ సంఘర్షణ జరిగే సావకాశం వున్నదా అని ఒక విలేఖరి అడగగా, మాటిగా సమాధానం ఏమీ ఇవ్వకుండా అయన ఈ మాటలన్నారు.

శ్రీ అయూబ్‌ఖాన్ నిన్న ఢాకాకి వచ్చారు పత్రికా విలేఖరుల ప్రశ్నలకు ప్రత్యుత్తరంగా ఆయన ఇంకా ఈ రూపాభిప్రాయాలు వెల్లడించారు: భారత దేశంలో వ్యవహారం చాలా కష్టమైనది. అదేదం మాట ఇస్తే ఆ ప్రకారం నడుచుకోదు. బెరుబారీ పగ్గాల బదిలీ విషయంలో ఒప్పందం ప్రకారం పాకిస్తాన్ తన బాధ్యతను నిర్వర్తించినా భారత్ నిర్వర్తించలేదు.

తూర్పు పాకిస్తాన్ రక్షణకు కొన్ని ఏర్పాట్లు చేస్తున్నాము. త్వరలోనే అవేమిటో మీకు తెలుస్తాయి. అప్పుడు మీరంతా ఆపం దిస్తారు.

భారత్‌లో సమస్త సైనిక విన్యాసాల సందర్భంలో పాకిస్తాన్ ఆకస్మికదాడి జరిగి మించబడుతుందని నే ననుకోను. ఈ విషయమై వారెవరివద్దనుంచీ హామీలు కోరవలసిన పనిలేదు.

భారత్‌నుంచి ముస్లిములను 'వెళ్ళగొట్టటం' గురించి విదేశాంగమంత్రి సమితిలో ప్రస్తావించే వున్నారు. లాంఛనంగా ఆ సమస్యను సమితిముందు పెట్టనందువల్ల ఫలితం వుంటుందనే నమ్మకంలేదు.

నెహ్రూకు నైజీరియా ప్రధాని ఉత్తరం

న్యూఢిల్లీ, నవంబరు 7: నైజీరియా కార్మికమంత్రి శ్రీ జె. ఎం. జాన్‌సన్ నేడు ప్రధానమంత్రిని కలుసుకొని నైజీరియా ప్రధానమంత్రి, భారత ప్రధానమంత్రికి తన ద్వారా పంపిన ఉత్తరాన్ని అందజేశారు.

జెకోస్లావాకియాకు ముడిఇనుము ఎగుమతులు

సాలుకు మరో 2 లక్షల టన్నులు: అధికారి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 7: భారతదేశం నుంచి చెకోస్లావేకియా ఇప్పుడు సాలుకు 10 లక్షలటన్నుల చొప్పున ముడి ఇనుమును దిగుమతి చేసుకుంటున్నదని, ఇప్పుడు కుదిరిన కొత్త వాణిజ్యఒప్పందంప్రకారం సాలుకు మరో 2 లక్షలటన్నుల చొప్పున ముడి ఇనుమును అధికంగా దిగుమతిచేసుకుంటుందని చెక్ విదేశీవ్యాపారమంత్రి శ్రీ హోసేజ్ నేడు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

ఈ ఒప్పందాన్ని అనుసరించి లాభ భారతదేశంలో యంత్రాలను, అనేకరకాల ఇంజినీరింగ్ పరికరాలను, కొబ్బరి నారనరుకులను దేశానికి చేరుకోబోతున్నట్లు గూడా అయన పేర్కొన్నారు.

భారతదేశంతో లాభ జరిపే వర్తకపు లావాదేవీలు సరుకులను అన్నిటిని భారతదేశం తాలూకు వాణిజ్యసౌకర్యాలోనే తెప్పించుకోడానికి ప్రయత్నం చేస్తామని, ఇందువల్ల భారతదేశం ఎక్కువగా ఆర్థికంగా ఎక్కువగా చెకోస్లావేకియానుంచి సరుకులను దిగుమతిచేసుకోడానికి వీలు అవుతుందని గూడా అయన చెప్పారు.

భారత జెకోస్లావేకియాలు కుదుర్చుకున్న ఈ ఒప్పందాన్ననుసరించి ఉభయదేశాలమధ్య 1964 లో చెరు. 19½ కోట్లు, 1965 లో 23½ కోట్లు, 1966 లో 24½ కోట్లు రూపాయల ఎగుమతి వ్యాపారం జరుగుతుంది. 1967, 68 లలో ఎగుమతి వ్యాపారం గురించి సంప్రదింపులు తరువాత జరుగుతాయి.

ఈ ఒప్పందంప్రకారం, భారతదేశం సంప్రదాయ సిద్ధంగా ఇక్కడ తయారవుతున్న దారపు నూలు, బట్టలు, చేయాకు, పేరుగల గంధపు, జీడిపప్పు, కాఫీ మొదలైన వాటిని ఎగుమతి చేస్తుంది. జెకోస్లావేకియానుంచి ముఖ్యంగా యంత్ర పరికరాలు, విద్యుత్ కర్మాగారాలకు కావలసిన భారీ యంత్రాలు, ట్రాక్టర్లు వగైరా దిగుమతి చేసుకుంటుంది. ప్రత్యేక రకాల ఉక్కు, ఉక్కు సామగ్రి, రసాయనాలు, రంగులు భారత పరిశ్రమలకు కావలసిన ఇతర ముడిసరుకులు జెకోస్లావేకియా సప్లయి చేస్తుంది.

ఒప్పందంపై సంతకాలు జరిగిన తరువాత కేంద్ర మంత్రి శ్రీ మనూభాయ్ షా మాట్లాడుతూ భారత జెకోస్లావేకియాల వాణిజ్య చరిత్రలో ఈ ఒప్పందం ప్రధాన సంఘటన అన్నారు. ఈ ఒప్పందం ప్రకారం భారతదేశంనుంచి దాదాపు 3 కోట్ల భారత పారిశ్రామిక వస్తువులు ఏటా జెకోస్లావేకియాకు ఎగుమతి అవుతూ ఉన్నాయి.

ప్రధాని నెహ్రూతో మాజీ ఫ్రెంచి ప్రధాని చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 7: మాజీ ఫ్రెంచి ప్రధాని శ్రీ ఎడ్గార్‌ఫోర్ నేడు ప్రధాన మంత్రిని కలుసుకొని అయనతో అనేక అంతర్జాతీయసమస్యలను గూర్చి చర్చించారు. అయితే ఏయే సమస్యలను గూర్చి వీరు ముఖ్యంగా చర్చించారో మాత్రం తెలియరావడంలేదు.

ఇంకో మాజీఫ్రెంచిప్రధాని శ్రీ మెండెస్ ఫ్రాన్స్‌గూడా ఈ మాసాలంలో భారత్‌కు వస్తున్నారు. అయన నవంబరు 21 నాటికి భారత్ చేరుకోవచ్చునని తెలుస్తున్నది.

ప్రధాని పర్యటన

న్యూఢిల్లీ, నవంబర్ 6: మాజీ ఫ్రెంచి ప్రధాని శ్రీ ఎడ్గార్‌ఫోర్ రెండు వారాలపాటు భారతదేశంలో పర్యటన కార్యక్రమం పెట్టుకొని నేడు ఇక్కడకు చేరుకున్నారు. అయన దూరప్రాచ్య దేశాలకు, చైనాలోనుగూడా పర్యటిస్తారు. ఢిల్లీలో అయన ప్రధాని శ్రీ నెహ్రూను, రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌ను, ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్‌హుసేన్‌ను, ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిని కలుసుకుంటారు.

జెం సోదరుల మృతిపై జనరల్ మిన్ ప్రకటన

సైగాన్, నవంబరు 6: పదవీచ్యుతుడైన అధ్యక్షుడు దిన్ జెం, అయన సోదరుడు దిన్ నూ "ప్రమాదవశాత్తు జరిగిన ఆత్మహత్య"ల్లో మరణించారని దక్షిణ వియత్నాం సైనిక విప్లవనాయకుడు అధ్యక్షుడు జనరల్ డొంగ్ వాన్‌మిన్ నేడు ఇక్కడ పత్రికావిలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

శ్రీ జెంను, అయన సోదరుణ్ణి సాయుధ సిబ్బంది శకటంలో సైనిక ప్రధాన కార్యాలయానికి తీసుకుని వస్తుండగా, ఆ శకటం కెప్టెన్ మధ్యగం పిస్తోలును తీసుకొనడానికి ప్రయత్నించి శ్రీ నూ మరణించారని జనరల్ మిన్ వివరించారు.

"వీధిలో గుమిగూడిన జనం అరవ్వడమ్ము లను లక్ష్యపెట్టకుండా ఉరికి చంపివెయ్యడానికి సిద్ధంగా ఉన్నందున సాయుధ సిబ్బంది శకటాన్ని అధ్యక్షుని భవనంవద్దకు పంపవలసి వచ్చిందని అయన తెల్పారు.

"శకటంలోజెం మూడు ఎక్కారు. అయన తరువాత నూ ఎక్కారు. సాయుధ సిబ్బంది శకటం ఎందుకు తెచ్చారని నూకెప్టెన్‌ను అడిగారు. సరిగ్గా అదేసమయంలో జనంకేకలు వినిపిస్తున్నారు. నూను కెప్టెన్ లోపలికిపెట్టాడు నూకెప్టెన్ పిస్తోలు తీసుకొనడానికి ప్రయత్నించి మరణించాడు" అని అయన వివరించారు.

(జెం, అయన సోదరుడునూ ఆత్మహత్య చేసుకోలేదనీ, నవంబరు 2 వ తేదీ ఉదయం వారిని నిర్బంధించిన కొద్దిసేపటికి సాయుధ సిబ్బంది శకటంలో ఉండగా వారిని కాల్చి చంపారనీ విశ్వసనీయ వర్గాలద్వారా వార్తలు అందాయి;

శ్రీ జెం, శ్రీనూ భౌతికదేహాలను అంత్యక్రియల నిమిత్తం వారి బంధువులకు అప్పగించడం జరిగిందని జనరల్ మిన్ కొన్ని ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

దీన్‌జం కనిష్ఠ సోదరుని విచారణ

ద. వియత్నాం ప్రభుత్వం ఆలోచన

సైగాన్, నవంబర్ 5: దీన్‌జం కనిష్ఠ సోదరుడు శ్రీ కాన్‌ను నేడు సైగాన్‌కు తీసుకువచ్చి, సైనికాధికారులకు అప్పగించారు.

శ్రీ కాన్‌హ్యూ పట్టణంలోవున్న అమెరికన్ కాన్సులేట్‌లో శరణార్థిపాదాంని అనుకున్నారని, కాని అమెరికా అధికారులు ఈ విషయాన్నిగూర్చి దక్షిణవియత్నాం అధికారులతో చర్చించినమీద, అయన్ను సైగాన్‌కు చేర్చి, అధికారులకు అప్పగించాలన్న నిర్ణయం జరిగిందని తెలుస్తున్నది.

అమెరికా అధికారులు శ్రీ కాన్‌ను దేశం నుంచి బయటకు పంపాలని అనుకున్నట్లు, ప్రభుత్వంమాత్రం అందుకు అంగీకరించక, అయన్ను అమెరికా అప్పగించవలసిందిగా కోరినట్లు తెలుస్తున్నది. అందువల్ల ప్రభుత్వం ఇప్పుడు శ్రీ కాన్‌ను విచారిస్తుందని భావిస్తున్నారు.

ఈలోగా అమెరికా రాయబారి శ్రీ హెన్రీ కాబట్ లాడ్జ్, తన భార్యతో సహా క్యాటాయ్ పగోడాను దర్శించారు. ఆ పగోడాలో అయన అరగంటసేపు వున్నారు. బౌద్ధులు ఘన స్వాగతం ఇచ్చారు.

'దిన్ జమ్,' అయన సోదరుడు 'న్హు'లు మృతిచెందిన పద్దతిని గూర్చి మరికొన్ని వార్తలు నేడు బయటికి వచ్చాయి. విప్లవ నాయకులు దిన్‌జమ్‌ను సురక్షితంగా అధ్యక్ష భవనంనుంచి బయటికి చేరుస్తామన్నారని, కాని అయన, అయన సోదరుడు 'న్హు'లు చివరి వరకు పెజారంగాను. దురహంకారంతోను వ్యవహరించినందువల్ల, విప్లవకారులు దిన్‌జంను కాల్చి చంపారని, "న్హు"ను కత్తిగాట్లు తుపాకితో పాచిని చంపారని ఈ వార్తలవల్ల తెలుస్తున్నది.

లూటన్ (ఇంగ్లండు), నవంబరు 8: లూటన్ నియోజకవర్గంలో జరిగిన ఉపఎన్నికలలో బ్రిటిష్ కార్మికపక్షం టోరీపార్టీ అభ్యర్థినిఓడించి, పార్లమెంటులో ఆ స్థానాన్ని తనవశంచేసుకున్నది,

ఏటేటా పొంగువల్ల తూర్పుగోదావరిలో 40 వేల ఎకరాలలో పంటల నష్టం

రిజర్వాయరు నిర్మాణానికి అభ్యర్థన: కోనసీమలో రైతుల నష్టాలు

(స్వకీయ విలేఖరి) కాకినాడ, నవంబరు 4:

తూర్పుగోదావరి జిల్లాపరిషత్తు చైర్మన్, ఆంధ్ర శాసనమండలి సభ్యులు శ్రీ తోట రామస్వామి నిన్నటిదినం రెవెన్యూ బోర్డు రెండవసభ్యుడు శ్రీ ఎం. టి. రాజును కలుసుకుని ఏటేటి వరదల ముంపుకు కారణాలు, వరదనివారణ సూచనలూ, ఏటేటి రిజర్వాయర్ పథకమూ వీటిని వివరిస్తూ ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

గత నెల 20 వ తేదీని సంభవించిన ఏటేటి వరదల కారణంగా పెద్దాపురం, పిఠాపురం, గొల్లప్రోలు, మల్లవరం, కాకినాడ ప్రాంతాలలో సుమారు 40 వేల ఎకరాలలోని వరి, చెరుకు, మిర్చి పంటలకు నివారితి నష్టం సంభవించిందని, ఇది సుమారు 15 లక్షల రూపాయలకు మించిఉంటుందని అంచనా వేశారని ఈ వినతి పత్రంలో వివరించారు.

ఏటేటి నదీ ప్రాంతం సుమారు 850 చ. మైళ్ళు ఉంటుంది. ఒక లక్ష క్యూసెక్కుల నీటిని, ఈ ఏరు, ఏటా విడుదల చేస్తూ ఉంటుంది—ఈ నదికి, సముద్రానికి పరపరిపోయే, మురుగులేదు. ఈ నీరు అంతా 225 కాలవగుండా పోతూ ఉంటుంది. సరియైన మురుగులేని కారణంగా దీని ప్రవాహప్రాంతం మెరకలు వేసుకుంటూ పోతున్నది. ఈ కారణంగా, వరదలవల్ల గ్రామాలు తుడిచిపెట్టుకుని పోతున్నవి. గ్రామాలు, వేలాది ఎకరాల పంట సాలినా తుడిచిపెట్టుకుపోయి, ప్రజలు విపరీత నష్టాలకు, బాధలకు గురి అవుతున్నారు. ఏటేటి వరదల కారణంగా, 1949—1950 సంవత్సరంలో 81 లక్షల 30 వేల రూపాయలు, 1955—56 సంవత్సరంలో 16 లక్షం 16 వేల రూపాయలు, ఈ సంవత్సరం 15 లక్షల రూపాయలూ నష్టం సంభవించింది.

2 కోట్ల రూపాయల వ్యయంతో ఏటేటి రిజర్వాయరు పథకాన్ని కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి కమిషనూ, ప్లానింగ్ కమిషనూ అమోదించి, మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కసారిగా ఈ పథకాన్ని నిర్వహించలేకపోతే రెండు మూడు స్థాయిలవారీగా నిర్మించవచ్చు. మొదటి మెట్టుగా, తక్షణం ఏటేటికి అడ్డ కట్టుకట్టాలి. ఇది అత్యవసరం. అందువల్ల 84 వేల ఎకరాల భూమికి, నీటి పారుదల పోయి ఉండటమే కాకుండా 50 వేల ఎకరాల భూమికి, రెండవ పంట క్రిందకు తేవచ్చు. ముఖ్యంగా అయకట్టు ప్రాంతానికి, గ్రామాలకు వరద ప్రమాదం నివారించవచ్చును. రెండవ దశగా, కుడి ఎడమ కాలవలను త్రవ్వి, అదనంగా ఆయకట్టుని పెంచవచ్చు. ఈ విషయాలన్నిటినీ శ్రీ రామస్వామి వినతిపత్రంలో వివరిస్తూ, తక్షణం దశల వారీగా, ఏటేటి రిజర్వాయరు పథకాన్ని అమలు జరుపమని దృఢకాలవను పునర్నిర్మిస్తూ, మెట్లు చేయాలని, గొర్రె కండె మురుగు కాలవను వెడల్పు చేస్తూ, కాలువలకు తక్షణం రిగ్యులేటర్లను నిర్మించాలి ప్రభుత్వాన్ని అర్థించారు.

శ్రీ రాజుగారు జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ తోట రామస్వామి, జిల్లా కలెక్టరు డాక్టర్ రావు కె. సేన, శ్రీ పంతం పద్మనాభం(ఎం. ఎల్. ఏ.) శ్రీ పంతం రాజారావుగార్లతో కలిసి ఏటేటి వరదలకు పాల్పడిన కాకినాడ, పిఠాపురం, పెద్దాపురం తాలూకా ప్రాంతాలను సందర్శించారు. ఏటేరు, దాని కాలువలు పొంగు కారణంగా మెరకలు వేసుకుపోయిన పొలాలను, (వరుసాలతో లోనయిన గ్రామాలను చూశారు. ఏటేటి వరద నిరోధానికి ఏటేటి రిజర్వాయరు పథకం అనులు వరవటమే, శాశ్వత పరిష్కారమని అభిప్రాయపడ్డారు. దబ్బ కాలవను వెడల్పు చేయటమూ, గొర్రికండె కాలువ, ప్రవాహం మరలింపు చేయటమూ వెడల్పు చేయటమూ, ఏటేటి మురుగుకు అత్యవసరమనే అభిప్రాయాన్ని ప్రకటించారు.

ఆ తరువాత పలువురు ప్రముఖులు రెవెన్యూబోర్డు మెంబరుని సందర్శించి, పరిస్థితి వివరించారు. గొర్రికండె ఏరియా రైతు సంఘాధ్యక్షుడు శ్రీ చెరుకువాడ వెంకటరత్నం, పిఠాపురం పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ టి. శ్రీరామమూర్తి, పిఠాపురం కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ యాళ్ల సూర్యనారాయణమూర్తి, శ్రీ ఆర్. వి. బి. శీతా రామస్వామి (ఎం. ఎల్. ఏ.) తదితరులూ వరద ప్రాంతాల సహాయానికి చేయవలసిన కార్యములు వివరించారు. తూర్పు గోదావరి జిల్లా రైతు సంఘం తరపున శ్రీ యం. భావనారాయణ, రెవెన్యూబోర్డు సభ్యుని సందర్శించి, అధిక పన్నులను తగ్గించవలసిందిగా కోరారు.

కోనసీమ పైరులు

(స్వకీయ విలేఖరి)

అంబాజీపేట, నవంబరు 4: ప్రకృతి రైతుపై ఈ ఏడు విరుచుకు పడినంతగా గతంలో లేదేమో అనిపిస్తున్నది. కొంత వరకు సకాలంలో వర్షాలు లేక మాగాణి పైరులు, మెట్టపైర్లు, వరద తాకిడిలేక లంక పైరులకు ప్రకృతి అన్యాయం చేసింది.

పరిపైరుతోపాటు, చెఱకు, పసుపు, కంద, పెండలం, పొగాకువంటి మెట్ట పంటలు కూడ ప్రకృతి ప్రణయ తాండవానికి బలి అయిపోయాయి.

వరి ఊడ్చినది మొదలు అన్నీ అవాంతరాలే. ఊడ్చిన తరువాత వర్షాలుపడి చేలు నిగారింపుగా పెరగాలి. అప్పుడే దుబ్బు చేయటం కూడ ప్రారంభిస్తాయి. అటువంటి సమయంలో వేసవి కాలాన్ని గుర్తు చేసింది ప్రకృతి. చేలు ఎరుపు రంగులోకి దిగాయి. రైతు చేసుమధ్యకు వెళ్ళి చూస్తే కళ్ళు గిర్రున తిరిగాయి. అధిక ధరలతో ఎరువులుకొని పెట్టుబడులు పెట్టిన చేనుకు "మండి పురుగు" పట్టింది. పురుగు నివారణకై అహోరాత్రాలు కృషిచేసి బజార్లలో హెచ్చు ధరలకు "ఎండ్రిన్"కొని నివారణ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ కొద్ది మందికో మాత్రమే పురుగు నివారణకు మందులు, చల్లుకునే స్ప్రేయర్లు లభించాయి. ఒకటా, రెండా, వేలాది ఎకరాలకు పట్టిన తెగులు పరిసమాప్తి చేయడానికి ప్రభుత్వ కృషి స్వల్పంగానే రైతులకు లభించింది. పురుగు బెడదనుంచి విరుగుడైపోతే చాలు అన్నట్లుగారైతులుపనిచేసి చేనుపరిక్షించుకున్నారు. మూడు వంతుల ప్రాంతాలలో బసంగి వంటను ఒబ్బిడిచేసుకున్న తరవాత వెలుగాలి, భారీ వర్షాలు నిదుపకుండా వానగురిసింది. కొన్ని చోట్ల చేలు కుళ్ళిన వాసనలు కుడ వేశాయి. కోతకు సిద్ధంగాఉన్న పంటచేలు కూడ నీటిలో నివాసం చేశాయి. పర్వాలేదనుకునే సమయంలో వర్షాలుమాని అకాలంలో పడటం రైతు వెన్నెముకను విరగగొట్టే నట్లయింది.

అక్కుళ్ళు, కృష్ణకాలుక చేలు అన్నీ ఈ సమయంలో తుదిక ప్రారంభించి పాలు పోసుకుంటున్నాయి. భారీవర్షాలు పొట్టపై పడటం వలన పొట్ట రాలిపోయింది. వీచిన గాలికి చేలు భూమిని కరుచుకుపోయాయి. కోనసీమలోని మూలు తాలూకాల్లోను మూడు వంతుల చేలు ఈ విధంగా గురి అయాయి. ఈ ఏడు ఎక్కువభాగం పొట్ట అవుతుందని, నగం వంట అయినా దక్కుతుందో లేదో అనుమానమని రైతులు అంటున్నారు. చేలలోని నిల్వనీరు సమయంలో పోని ఫలితంగా కుళ్ళిన వాసనలుకూడా కొట్టాయి.

కొత్తపేట తాలూకాలో వరితోపాటు మెట్ట పంటలైన పసుపు, కంద, పెండలం, అరటి తోటలకు కూడ తుపాను గాలి అధిక వర్షాలు కొంతవరకు నష్టాన్ని కలుగ జేశాయి. చెరకు తోటలు నేలపై పడివేయబడి, మళ్ళీ ప్రారంభ దశలోకి వచ్చాయా? అనిపిస్తూంది.

భారీ పెట్టుబడులు, అత్యధిక వన్నులు చెల్లించే ఈ సమయంలో ప్రకృతి ఇలా విజృంభించడంతో వ్యవసాయమంటే రైతుకు హడలు పుట్టిందనటంలో అతిశయోక్తి లేదు. సహజంగా ప్రతి ఏటా గోదావరి వరదలు రావటం వలన కొద్ది ప్రాంతాలలోని చేలు వరదనీటికి గురి అవడం, కొంత నష్టం రావడం జరిగేది. లంకపైరులు కొన్ని వరదతాకిడికి ప్రాణం పోసుకునేవి. ఈ ఏడు వరదలు కూడా చెప్పుకోతగ్గంతగా రావడమన మూడు వంతుల లంక భూములకు వరద నీరు తాకనే లేదు. తత్ఫలితంగా లంకవంటలు కూడ దిగుబడి తగ్గవచ్చని లంక రైతులు చెప్పారు.

ఏది ఏమయినా ఈ ఏడు, మాగాణి సాగు చేసే రైతు అయినా, మెట్ట సాగుచేసే రైతు అయినా పెట్టిన పెట్టుబడులకే వోచుకోలేదు. ఇటువంటి సమయంలో రైతులు ప్రభుత్వానికి ఈ మధ్యనుపెంచిన వ్యవసాయ అప్పులు, ఎరువుల అప్పులు వాయిదాచేసి కష్టమొచ్చి నష్టపడిన రైతుపై సాధ్యమైనంతవరకు కొత్తగా విధించిన సర్‌చార్జీలయినా మినహాయించి నిలువుదల చేయటం చేసినట్లయితే రైతులకు మేలు జరుగుతుంది.

లేఖలు

మద్రాసు-హౌరామెయిల్‌లో ప్రయాణికుల ఇక్కట్లు

ఆర్యా, మద్రాసు-హౌరా మెయిల్‌లో మూడవక్లాసు ప్రయాణికులు దుస్థితి చెప్పశక్యముగాకుండా వున్నది. హౌరా నుంచి మద్రాసు వచ్చే మెయిల్‌కి విజయవాడలో ఒక బోగీని చేరుస్తారు. మెయిల్ విజయవాడ స్టేషనుకు రాకుండానే ప్లాటుఫారంమీదవున్న కుర్రాళ్ళు ప్రయాణికులబట్టకువచ్చి "బెర్తు కావాలా? సిట్టింగు కావాలా?" అని అడుగుతున్నారు. బెర్తు అయితే ఒకటేటు సిట్టింగు అయితే ఒక రేటు వసూలు చేస్తున్నారు. ఇది పబ్లిక్‌గా జరిగే సంఘటన. తమ సౌకర్యం కోసం బ్లాక్‌మార్కెట్టును ప్రోత్సహించటం ప్రయాణికులకు తగదనిని. అయినా డిపార్ట

రాజధాని వార్తలు

పల్లెల్లో యూనానీ వైద్య ప్రచారం

వైద్యులకు గవర్నరు సలహా

హైదరాబాద్, నవం 7: ఆంధ్రప్రదేశ్ గవర్నరు, జనరల్ ఎన్. ఎం. శ్రీ జగేష్ వైద్య రంగంలో ఇటీవల పరిశోధనా ఫలితాలను సమీనించాలని, రోగ నిధానమునకు ఎక్స్-రే, పథాలజికల్ పరీక్షలను పూర్తిగా వినియోగించాలని యూనానీ, ఆయుర్వేద వైద్యులకు సలహా ఇచ్చారు.

గవర్నరు నిన్న సాయంత్రము నిజామియా పదర్ సిఫిఖాగట్‌లో యూనానీ, తివ్వగోస్పత్రిని ప్రారంభించారు. పల్లెల్లో యూనానీ వైద్యమును ప్రచారము చేయాలని చెప్పారు.

"మన దేశంలో యూనానీ, ఆయుర్వేదం అనాదినుంచి అభివృద్ధి అవుతూవుంది. సమీపమ 28 లక్షలకుపైగా రోగులు ఆంధ్రప్రదేశ్‌లోని యూనానీ ఆస్పత్రులలో చికిత్స పొందారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రభుత్వాలు గూడా దేశీయవైద్యానికి ప్రోత్సాహము ఇస్తున్నాయని గవర్నర్ చెప్పారు.

అఖిలభారత యూనానీ త్రిబ్బీ మహాసభ అధ్యక్షుడు హకీం అబ్దుల్‌హమీద్ అధ్యక్షోపన్యాసంలోగా ర్వము హైదరాబాద్‌లో యూనానీ వైద్యమునకు మంచి ఆదరణ పుండేదని చెప్పారు, హకీములను తయారుచేయుటలో నిజామియాత్బీ కళాశాలకృషిని హకీంహమీద్ అభినందించారు.

డాక్టర్ జి. ఎస్. మేల్కోటే యూనానీ వైద్యానికి ప్రాధాన్యము ఏమీ తగ్గలేదని పూర్వము ఎల్లావుందో ఇప్పుడూ అల్లాగే వుందని అన్నారు.

అఖిలభారతసంఘాధ్యక్షుడు హకీం వి. వరాంఖదాన్ ప్రాగతోపన్యాసములో యూనానీ చికిత్సాలయాలను ఎక్కువచేయాలని కోరారు.

రాష్ట్ర వ్యవసాయ కూలీల మహాసభ

హైదరాబాద్, నవంబర్ 5: రెండురోజుల పాటు వీరాలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కూలీల యూనియన్ ఏడవ మహాసభ నిన్న పెద్ద బహిరంగసభతో ముగిసింది. పార్లమెంటులో ప్రతిపక్షము నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్, శ్రీ పి. సుందరయ్య, శ్రీ టి. నాగిరెడ్డి, శ్రీ జి. బాపయ్య, కె. మోహన్‌రావు ఉపన్యసించారు.

ఆంధ్రప్రదేశ్ అంతటినుండి 515 మంది ప్రతినిధులు 156 గురు సోహర్ల ప్రతినిధులు సమావేశానికి వచ్చారు. ప్రేడియూనియన్ కాంగ్రెసు తరఫున శ్రీ కె. యల్. నరసింహం మహాసభకు శుభాకాంక్షలు తెలియజేశారు.

మహాసభ ప్రధానముగా కూలీ, బంజరు భూములు గురించి చర్చించారు. ప్రభుత్వము నిర్మాయించిన కనీస కూలీలను మార్చాలని, పెంచించాలని కోరారు. రాష్ట్రాన్ని రెండు మండలాలుగా విభజించి ఒకమండలంలోగాజకు రు. 2 లు, రు 1-50; రెండవమండలంలో రు 1-50 లు, రు 1 భారీ, తేలికపనినిబట్టి నిర్ణయించాలని సూచించారు.

పెద్దకూలీకోసము మహామాళ్ళకాలంలో పోరాటం సాగించవలసిందిగా వ్యవసాయ కూలీలను కోరారు.

బంజరుభూముల పంపిణీలో ప్రభుత్వము అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానమును మహాసభ నిశితముగా విమర్శించారు.

అంతర కళాశాల సాంస్కృతిక ఉత్సవాలు

హైదరాబాద్, నవంబర్ 6: అంతర కళాశాల సాంస్కృతిక ఉత్సవాలు డిసెంబరు మొదటి వారములో జరుగుతాయి. నృత్య, నాటక, సంగీత పోటీలలో పాల్గొనదలచినవారు నవంబరు 20 లోగా నమోదు కావాలని సెనెట్ స్టార్ సిండికేట్, (విద్యానగర్) అధ్యక్షులు శ్రీ శాండిల్య, కార్యదర్శి శ్రీ జి. రామకృష్ణ తెలుపుతున్నారు.

495 కిలోల సంచదార స్వాధీనం

హైదరాబాద్, నవంబర్: సంచదార గిడ్డంగుల ఉద్యోగి, వారి సిబ్బంది నిన్న మీర్ ఆలం మండీలో ఒక దుకాణంపై దాడిచేసి అక్రమంగా నిల్వచేసిన 495 కిలోల సంచదారను స్వాధీనము చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

డిప్లొమా ఫలితాలు

వాల్తేరు, నవంబర్ 7: 1963 అక్టోబర్‌లో జరిపిన 'పిల్లల ఆరోగ్యం' (చైల్డ్ హెల్త్)లో డిప్లొమా పరీక్షలో క్రింది నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

1603 5 6 7 8 మరియు 19.

యుద్ధగేయాల కదంబం

హైదరాబాద్, నవంబర్ 6: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నవంబరు 16 న గాంధీభవన్‌లో 'యుద్ధ గేయాల కదంబము'ను విడుదల చేస్తారు. పరిశ్రమల మంత్రి డా. లక్ష్మీ నరసయ్య అధ్యక్షత వహిస్తారు. సమాచారశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు వుత్సవమును ప్రారంభిస్తారు.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, నవంబర్ 6: సలార్‌జంగ్ మ్యూజియం, మ్యూజియాలజీ విద్యార్థులు ఉస్మానియా గవర్నరును సందర్శించారు.

సియంత్రము గవర్నరు రాజధానియా జనరల్ ఆస్పత్రిలో లిబ్బీ యూనానీ గోష్ఠిని ప్రారంభించారు.

తనఖాలపై రుసుం

ఆం. ప్ర. వాణిజ్య పరిశ్రమల సమాఖ్య ఆందోళన

హైదరాబాద్, నవంబర్ 6: అధికారం ప్రాంతములో ప్రతి తనఖా నిబంధనపై 5% రుసుము విధించడానికి పంచాయతీలకు అధికారము ఇస్తూ ఇటీవల పంచాయతీ రాజ్య శాఖవారు తయారుచేసిన నిబంధనపట్ల ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల సమాఖ్య పాలక సంఘం ఆందోళన వ్యక్తముచేసింది.

అనేక పరిశ్రమలు నగర శివార్లలో ఇటీవల పంచాయతీ సమితులు స్థాపన అయినదాంట ఏర్పడుతున్నవని, ప్రతి పరిశ్రమ తాకట్టుమీద అర్థికసహాయ సంస్థనుండి అప్పుచేయవలసి వుంటుందని సమాఖ్య కార్యదర్శి శ్రీ సి. ఎ. రెడ్డి ఒక పత్రికాప్రకటనలో చెప్పారు.

"ప్రస్తుతము రాష్ట్ర ఖజానాలకు 1¼% స్టాంపు డ్యూటీ వున్నది. పంచాయతీ సమితులుకూడా 5% విధిస్తే పెట్టుబడి ఖర్చు భారమవుతుంది. రుసుము విధింపు పాతపరిశ్రమలకు భారమవుటయే గాక కొత్త ప్రాంతాలలో కొత్త పరిశ్రమలు ఏర్పడుటకు అవరోధము కాగలదు" అని కార్యదర్శి చెప్పారు.

ఈ విషయాన్ని పైవరకు తీసుకొని వెళ్ళే నిమిత్తము సమాఖ్య అధ్యక్షులు ఎస్. రామాచార్, పి.ఎల్. భండారి, శ్రీధరరావుసూర్యక్, రామారావు మాచర్ల, ఎ. యస్. రాజగోపాల్‌లతో ఒకసంఘాన్ని నియమించింది.

శ్రీ ఆవుల గోపాల కృష్ణమూర్తి

తెనాలి పురపాలక సంఘ సన్మానం

తెనాలి, నవంబరు 6: మాజీ పురపాలక అధ్యక్షులు లాయరు శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారు అమెరికా, యూరపులో పర్యటన చేసి మద్రాసునుంచి రైలులో వేడిర్చుటకి రాగానే రెక్కలుండి స్టేషనుకువచ్చి స్వాగతం చెప్పి పుష్పమాలలు సమర్పించారు.

మునిసిపల్ బాలుర ఉన్నతపాఠశాల నాగకళా మందిరంలో యెయ్యిమన్ త్రిత్వ శ్రీరాములు అధ్యక్షతను శ్రీ గోపాలకృష్ణమూర్తిగారికి పౌరసన్మానం జరిగింది. చైయర్మన్ సన్మానపత్రం సమర్పించారు. మిత్రులు పుష్పమాలలువేశారు. పురపాలక ఉపాధ్యక్షులు డాక్టర్ చంద్రమౌళీశ్వర సత్యనారాయణ వందన సమర్పణచేశారు. (స్వ. వి.)

మద్రాసు వార్తలు

రష్యన్ ట్రాక్టరు మెకానిక్స్ శిక్షణ తరగతి

హైదరాబాద్‌లో నిర్వహించ దలచినట్లు ప్రసాద్ వెల్లడి

మద్రాస్, నవంబరు 6: ఈ సారి యం. ఎస్. ఎస్. ఆర్. ట్రాక్టరు మెకానిక్సు శిక్షణ తరగతులను ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్‌లో నిర్వహించదలచినట్లు నేషనల్ ఇంజినీరింగ్ కంపెనీ (మద్రాస్) ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వి. జి. ఎస్. వి. ప్రసాద్ చెప్పారు.

మద్రాస్‌లో శిక్షణతరగతి ముగిసిన సందర్భాన నిన్నసాయంత్రము జరిగిన ఉత్సవమునకు భారతదేశంలో యు. ఎస్. ఎస్. ఆర్. వాణిజ్య కమిషనర్ శ్రీ పి. ఎస్. నూత్రెచెవ్ అధ్యక్షత వహించారు. శ్రీమతి మార్ట్రెనిచెవ్ శిక్షణను విజయవంతముగా పూర్తిచేసినవారికి సర్టిఫికెట్లు వందిపెట్టారు.

శ్రీ ప్రసాద్ స్వాగతముచెప్పి శిక్షణ తరగతుల నిర్వహణకు తోడ్పడిన రష్యన్ టెక్నీషియన్ శ్రీ సర్గేన్, దుబాసి శ్రీ సాన్పాన్, లెక్చరర్ శ్రీ గోపాచెవ్‌కు కృతజ్ఞతలుచెప్పారు.

అక్టోబరు 7 న హోం మంత్రి శ్రీ కక్కన్ ప్రారంభించిన ఈ పాఠశాలలో 36 మంది చొ 31 మందిని అసాండము శిక్షణపొందారు. ఇవాళ 24 గురు సర్టిఫికెట్లను తీసుకున్నారు.

శ్రీ మార్ట్రెనిచెవ్ అధ్యక్షోపన్యాసములో (ట్రాక్టర్లను ఎక్కువగా సరఫరాచేసి రష్యా భారతదేశమునకు అధికోత్పత్తికి తోడ్పడగలదని అన్నారు.

విద్యార్థులపక్షాన శ్రీ ఎ. సుబ్బయ్య శిక్షణ ఇచ్చినవారికి, శిక్షణతరగతి ఏర్పాటు చేసిన శ్రీ ప్రసాద్‌కు కృతజ్ఞత తెలిపారు.

శిక్షణలో ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానములో వచ్చిన శ్రీయుతులు ఎ. సుబ్బయ్య, అర్ముగం, కె. గోవిందరాజన్‌లకు శ్రీమతి మార్ట్రెనిచెవ్ నేషనల్ ఇంజినీరింగ్ కంపెనీ తరఫున ప్రత్యేక బహుమతులను అందజేశారు.

శ్రీమతి ప్రసాద్ శిక్షణతరగతులు నిర్వహించిన రష్యన్ నిపుణులకు, శ్రీ గోపాలన్‌కు జ్ఞాపకచిహ్నంగా బహుమతులను ఇచ్చారు. శ్రీ అక్షయం వందనసమర్పణ చేశారు.

మద్రాస్‌లో రసాణా సమస్యల పరిశీలన

మద్రాస్, నవంబర్ 6: దేశంలోని వివిధ రాష్ట్రాలలో రవాణా సమస్యలను పరిశీలిస్తున్న ప్రపంచబ్యాంకు బృందము బెంగుళూరు నుంచి నేటిమధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు. బృందంలోని సభ్యులు శ్రీ హెన్రీ ఆర్డర్, శ్రీ గ్రాంట్ ఓటాలు రేపు ఉదయం రవాణాశాఖ ఇంజినీరులను కలుసుకుంటారు, సాయంత్రం వచివారాయంలో ప్రభుత్వ ఉద్యోగులతో చర్చలు జరుపుతారు.

చేనేతవారికి సహాయం

కార్యవర్గంచే రాయబార సంఘం ఏర్పాటు

హైదరాబాద్, నవంబర్ 5: ఆంధ్రరాష్ట్ర చేనేతకార్మికుల కార్యవర్గము చేనేతవారికి అగ్రాంత సహాయంకోసము అర్థించే నిమిత్తము కేంద్రపరిశ్రమల మంత్రిగారు రాయబారులు వెళ్లాలని నిర్ణయించి ఒకసంఘాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సంఘంలో అధ్యక్షులు శ్రీ టి. కోటయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య, శ్రీ, ఆర్. జగన్నాథరావు, వి. వీరభద్రరావు, కె. ఎ. వరా, డి. రామాంజనేయులు సభ్యులుగా వున్నారు.

చేనేతమండలి ఇచ్చే నిధిని పూర్తిగా వినియోగించుటలేదని రాష్ట్రంలను అదే శించాలని భారతప్రభుత్వాన్ని కార్యవర్గము కోరింది.

ప్రజాస్వామ్య సామ్యవాద నివారణ పత్రములో చేనేతకు నిర్దుష్టమైన స్థానము లేనందుకు కార్యవర్గము నిరసించింది.

త్రవ్వకాలలో దొరికిన విగ్రహాలు

తంజావూరు, నవంబర్ 6: ఇక్కడ నుడుక్కూర్ పల్లివాసల్ వీధిలో మహమద్ యూసఫ్ అనే ఆయన స్థలంలో పునాదికి త్రవ్వకం సాగిస్తుండగా 4½ అ. ఎత్తుగల సటరాజవిగ్రహం, 3½ అడుగుల ఎత్తుగల శివకామసుందరి అమ్మవారి విగ్రహం, అదే ఎత్తుగల స్వామివిగ్రహం కనుపించాయి. స్వామి, అమ్మవారు, మరోవిగ్రహం విడిగా దొరికాయి. వినాయక విగ్రహంకూడా వున్నది. కొన్ని పూజాపాత్రలు దొరికాయి. వీటిని పట్టుకొట్టెతలూలా కదిలేకి చేశారు.

స్థానిక సంస్థల పాఠశాలల్లో సమష్టి పరీక్షలు

మద్రాస్, నవంబర్ 6: 1963-64 నుంచి స్థానికసంస్థలు నిర్వహించే పాఠశాలలో 1 నుంచి 8 వ తరగతివరకు సమష్టిపరీక్షలు వుండవు. ఈ విషయాన్ని పంచాయతీలను మునిసిపాలిటీలకు, మద్రాస్ కార్పొరేషన్‌కు తెలియజేయబడింది.

నగరంలో కొత్తబస్సుమార్గం

మద్రాస్, నవంబర్ 7: నిన్నటి నుండి రోడ్డురవాణా అధికారులు 29 (ఎ) పేరుతో ఒక కొత్త బస్సుమార్గమును ఏర్పాటు చేశారు. ట్రిప్లికేన్‌నుండి పెరంబూరువరకు నాలుగుబస్సులు ఈ మార్గముమీదుగా నడుస్తాయి.

అల్జీరియా అధ్యక్షుడు అహమ్మద్ బెన్‌బెల్లా, మొరాకో రాజు హస్సన్ బొమోకా (మాలి) నగరంలో జరిగిన సమావేశంలో ఉభయదేశాల సరిహద్దుల్లో యుద్ధవిరమణ ఒడంబడికపై సంతకాలు చేశారు. —యు. పి. ఐ.

ప్రతీకారవాదులు: రష్యా రక్షణమంత్రి హెచ్చరిక

మాస్కో, నవంబరు 6: ప్రపంచాన్ని అణ్వస్త్ర యుద్ధ ప్రమాదానికి గురిచేయాలని, రష్యా తదితర సోషలిస్టు రాజ్యాలపైన యుద్ధానికి దిగాలని ప్రయత్నించే సామ్రాజ్యవాద, ప్రతీకార వాద, శక్తులను సోవియట్ రక్షణమంత్రి మార్షల్ శ్రీ మలినోవస్కీ తీవ్రంగా హెచ్చరించారు.

అక్టోబరు విప్లవ వార్షికోత్సవ సందర్భంలో సైన్యాలకు ఇచ్చిన లక్షణంలో శ్రీ మలినోవస్కీ సోవియట్ ప్రభుత్వం శాంతి సోపానాలకు, యుద్ధ ప్రమాదాలు తగ్గించడం చేస్తున్నప్పటికి విశదీకరించారు. అస్త్రపరిక్షేపం నిషేధపు టొప్పందం మానవాళికి ఆశాజ్యోతిగా వర్ణించారు. శాంతి శత్రువులను రష్యన్ సైన్యాలు కనిపెట్టి వున్నవని తెలిపారు. దురాక్రమణదారులను అణచివేయగలరని హామీ నిచ్చారు.

ఆయన ఇట్లా అన్నారు: "మాస్కో సంధిమీద సంతకాలు జరగడంతో శాంతిని కామించే మనవారిలందరూ సంతోషించింది. వారి ఆశలు తీరుకొన్నాయి. అయితే రష్యామీద యుద్ధాన్ని రెచ్చగొట్టాలనే జనం ఇంకా వున్నారు. అందువల్ల రష్యా ప్రజలుకాని, సైన్యంకాని ప్రమత్తమై వుండేందుకు వీలులేదు. శాంతికి పరోధులైన వారిని రష్యా సదా కనిపెడుతూనే వుంది. వారిని గురించి ఎంతమాత్రం ఏమరుపాటును చూపించడంలేదు దురాక్రమణదారు శెవరైనా వారిని అణిచివేయడానికి రష్యా సైన్యం సిద్ధంగా వుంది.

జర్మనీ ఏకీకరణ కృశ్చేవ్ అభిప్రాయం

మాస్కో, నవంబర్ 7: పశ్చిమ జర్మనీలో కూడా సామ్యవాదసంబంధమైన పద్ధతిలో జరిగితేకాని జర్మనీ ఏకీకరణ జరగదనే అభిప్రాయాన్ని సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ నిన్న నిక్కచ్చిగా ప్రకటించారు.

అమెరికన్ పారిశ్రామిక ప్రముఖులతో ఆయన ముచ్చటిస్తూ జర్మనీలో సాయుధ సైన్యాలను తగ్గించడం సాధ్యమేనని తామా విషయమై ఆలోచిస్తున్నామని అన్నారు.

తూర్పు, పశ్చిమజర్మనీలలో సైన్యాన్ని మూడవవంతు తగ్గించాలి. తాము లోగడచేసిన ప్రతిపాదనకు ఇంకా కాలదోషంపట్టలేదన్నారు.

సరిహద్దుల్లో అటకాయింపును గురించి అమెరికన్ వ్యాపారస్థులతో మాట్లాడుతూ శ్రీ కృశ్చేవ్ ఇంకా ఇట్లాఅన్నారు: "బెర్లిన్ రోడ్డుమీద ఈ సైనిక శకటాలు తగాదా విడువు లేకుండా కొనసాగినట్లయితే, పెద్ద యుద్ధం—పూర్తి యుద్ధం ప్రారంభమై వుండేది. ఇప్పుడు గూడా అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు లండనరం కలసి ఏర్పాటుచేసుకున్న పద్ధతులను పరిపాలించకుండా శకటాలను రోడ్లమీదుగా పంపితే తిరిగి వాటిని రష్యా అటకాయించగల పరిస్థితి ఏర్పడవచ్చు, ఇప్పుడుగూడా ఇక్కడ తగాదా మీపక్షంవారి తరఫునుంచి వచ్చింది. మా మటుక్కు మేము సత్సంబంధాలను కోరుకుంటున్నాము."

ఈ పర్తకుంతోవున్న ఒక విలేఖరికిప్రశ్నకు సమాధానం ఇస్తూ, అక్కడ యుద్ధాన్నితెచ్చి పెట్టే ఉత్తర్వులేమీ తాము ఇవ్వలేదని శ్రీ కృశ్చేవ్ నిజంచేశారు. "అయితే ఇక్కడ సైనికుడు, సైనికవిధులతో వ్యవహరించవలసి వుంటుంది.

ఆమార్గంలో ఏ పద్ధతిని అనుసరించాలో, దానిని అవతలివారు అనుసరించనిపక్షంలో, వారి శకటాలను ఆపివేయడమే జరుగుతుంది. ఆటువంటి ఆదేశాలుమాత్రం ఇచ్చి వున్నాము. వాటిని అవతలివారు కాదని బలంతంగా పోజుకొస్తే, వారికి బలంతో సమాధానం చెప్పవలసి వస్తుంది. సైనికుడు సైనికుని విధులను నెరవేరుస్తాడు. అతను విదేశాలకు మంత్రి కాదుగదా! అందుచేత మనలనలోగే దిగడు. తన పని చేస్తాడు. మీ సైనికులు అంతే. మా సైనికులు అంతే."

రాష్ట్ర నాల్గవ ప్రణాళిక

డిసెంబరు 2 నుంచి ఢిల్లీలో చర్చ

హైదరాబాద్, నవంబర్ 7: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నాల్గవ పంచవర్ష ప్రణాళిక స్వరూపాన్ని గురించిన చర్చలు రాష్ట్ర, కేంద్ర ప్రతినిధులమధ్య డిసెంబరు 2, 3, 4 వ తేదీలలో న్యూఢిల్లీలో జరుగుతుందని నేడిక్కడ అధికారర్యా ప్రకటించబడింది.

రాష్ట్ర ప్రభుత్వం నాల్గవ ప్రణాళిక మొత్తము రు 450 కోట్లు వుండాలని ప్రతిపాదించింది.

రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నాయకత్వాన దాదాపు 24 మంది సీనియర్ ఉద్యోగులు, శాఖాధిపతులు ఈ చర్చలలో పాల్గొంటారని తెలుస్తున్నది.

రాష్ట్రాలలో ఖనిజ సంపదాభివృద్ధి

బెంగుళూర్, నవంబర్ 7: పూర్తిగా రాష్ట్ర ఉపయోగార్థం కేటాయించబడిన ఖనిజప్రాంతాలుగల రాష్ట్రాలను, ఖనిజ సంపదాభివృద్ధి పథకాలను, ఈ విషయంలో సాధించిన అభివృద్ధిని తెలియజేసే నివేదికలను పంపవలసిందిగా కేంద్రప్రభుత్వము కోరిందని తెలుస్తున్నది.

ఖనిజాల ఎగుమతులను, ముఖ్యంగా ఇనుప ఖనిజం ఎగుమతులను పెంపొందించేందుకు కేంద్రప్రభుత్వము శ్రద్ధవహించనదని, వచ్చే 10-15 ఏండ్లలో 250 లక్షల టన్నులమేరకు ఇనుపఖనిజాన్ని ఎగుమతి చేయదలచినదనీ తెలుస్తున్నది.

రష్ట్ర ఉపయోగార్థం 'రిజర్వు' చేసిన ప్రాంతాలనుండి ఖనిజాలను ఇంకా ఉపయోగించుకొనుండావుంటే, ఆ ప్రాంతాలనుండి ఖనిజాలను త్వరిత సాధ్యమై నంతవరకుఉపయోగించుకోవలసిందిగా సైనికులరంగమును కోరవచ్చునికూడా కేంద్రప్రభుత్వము సూచించినట్లు తెలుస్తున్నది.

రాకెట్ విధ్వంసి

రష్యా ప్రదర్శన

మాస్కో, నవంబర్ 7: రష్యా విప్లవ వార్షికోత్సవం సందర్భంగా నేడిక్కడ జరిగిన బ్రహ్మాండమైన విన్యాసంలో రాకెట్ విధ్వంసిని ప్రదర్శించారు.

అత్యధిక శక్తికల రాకెట్‌గా రష్యనులు చేబుతున్న అస్త్రం ఇదే కావచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

మాస్కో విన్యాసంలో మొట్టమొదటిసారి, చోదిత రాకెట్ విధ్వంస యూనిట్ పాల్గొన్నట్లు సోవియట్ అధికార వార్తాసంస్థ "టాస్" ప్రకటించింది.

గగనంనుంచి గాలి ఏ అస్త్రాలనైనా అని ఛేదించగలవట.

చెకోస్లోవేకియాతో కొత్త వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, నవంబరు 7: చెకోస్లోవేకియాతో మధురుగున్న కొత్తవాణిజ్యఒప్పందం ప్రకారం భారతదేశంనుంచి ఆ దేశానికి పారిశ్రామిక వస్తువులు, ముడిఇనుము అధికంగా ఎగుమతికాగల అవకాశం ఏర్పడుతున్నది.

ఈ ఒప్పందమీద నేడు సంతకాలు జరిగాయి. 1964 జనవరినుంచి ఇది అమలులోకి వస్తుంది. ఇప్పుడు మూడు సంవత్సరాల ఒప్పందంస్థానంలో ఇది చలామణీ అవుతుంది.

భారతదేశం తరఫున ఈ ఒప్పందంమీద శ్రీ మనూభాయ్‌షా, చెకోస్లోవేకియా తరఫున శ్రీ హోమేజ్ సంతకాలు చేశారు.

చైనాలో బ్రిటిష్ అణుశాస్త్రవేత్తలు

లోం, నవంబర్ 6: బ్రిటన్‌లో ఇదివరలో పనిచేసిన ఇద్దరు అణు శాస్త్రవేత్తలు క్లాస్ ఫుక్స్, బ్రునో పాంటికార్వో, ప్రస్తుతం చైనాలో అణ్వస్త్ర నిర్మాణంలో నిమగ్నులై వున్నారని 'కాంటినెంటల్' వార్తాసంస్థ వెల్లడించింది. ఫుక్స్‌కు బ్రిటనులో 14 సంవత్సరాల శిక్షపడింది. 9 ఏండ్లు గడిచాక 1959 నాన్‌లో విడుదలైన తూర్పు జర్మనీ వెళ్ళాడు. పాంటికార్వో ఇటాలియన్. 1950 అక్టోబరులో బ్రిటన్‌నుంచి రష్యాకు పారిపోయాడు. 1956 లో రష్యా పౌరసత్వం పొందాడు.

అధీనప్రాంతాలస్వాతంత్ర్యానికి ఇష్టపడితేనేపోర్చుగల్ తో చర్చ

లిస్బన్ వైఖరి సమితి తీర్మానాలకు అనుగుణంకాదని ఆఫ్రికాదేశాల ప్రకటన

సమితికార్యాలయం, నవంబరు 7: పోర్చుగల్ తన అధీనంలోని అన్యదేశాలకు స్వాతంత్ర్యం ఇవ్వటానికి అంగీకరిస్తేనే ఆ దేశంతో సంభాషణ అనేది కుదురుతుందని సమితిలోని ఆఫ్రికా దేశాల ప్రతినిధులు స్పష్టంగా ప్రకటించారు.

పోర్చుగల్ విదేశాంగమంత్రితో ప్రాథమిక చర్చలను పురస్కరించుకొని ఈ ప్రకటన చేయబడింది. వలసవిధానం పనికిరాదనే సమితి తీర్మానానికీ, పోర్చుగల్లు అధీనంలోగల ప్రాంతాలకు స్వయంనిర్ణయాధికారం ఇవ్వాలన్న అభివృద్ధదామండలి తీర్మానానికీ అనుగుణంగా అయితేనే ఆదేశంతో సంభాషణ అనేది పొసగుతుంది. అయాప్రాంతాల స్వాతంత్ర్యం గురించి వాటి ప్రతినిధులూ, పోర్చుగల్లు అధికారులూ ముఖాముఖీ చర్చించుకొనటానికి వలసిన వాతావరణాన్ని సృష్టించటమే ఆ సంభాషణ యొక్క ప్రయోజనమై వుండాలి. కాని పోర్చుగల్లు లక్ష్యం అదికాదని స్పష్టం అయింది. అందుచేత ఈ పరిస్థితులలో ఆ దేశంతో సంభాషించి ప్రయోజనంలేదని మేము భావిస్తున్నాము అని వారు ఆ ప్రకటనలో వివరించారు.

సముద్రజలశుద్ధి కేంద్రం పరిశీలన

మద్రాస్, నవంబరు 6: సముద్రజలమును శుద్ధిచేసే కర్మాగారం ఏర్పాటుగూర్చి పరిశీలించి నివేదిక ఇవ్వవలసిందిగా రాష్ట్రప్రభుత్వము వెస్టింగ్ హౌస్ ఎలెక్ట్రిక్ ఇంటర్నేషనల్ కంపెనీ (అమెరికా)ని కోరినట్లు పరిశ్రమలమంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ నేడు వెల్లడించారు.

అబ్‌దాబీ (అరేబియా)లో రోజుకు 10 లక్షల గాలనుల నీళ్ళు లభించగల పెద్దకేంద్ర మొకటివుందని, ప్రపంచములో కల్లా దానిని పెద్దది అంటారని మంత్రి చెప్పారు.

కరీంగంజ్ సరిహద్దుల్లో పాక్ యుద్ధోన్మాదం

భారత్ గ్రామం తమదని వాదం: పంటభూముల దురాక్రమణ

షిల్లాంగ్, నవంబరు 6: కరీంగంజ్ సరిహద్దులలో పాకిస్తాన్ యుద్ధోన్మాదపు పనులను ఇంకా కొనసాగిస్తూనేవున్నదని అస్సాం ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అన్నారు.

ఇక్కడకు ఆ సరిహద్దులనుంచి చేరుతున్న అధికార వార్తలనుబట్టి పాకిస్తానీలు లఫాశైల్ ప్రాంతంలో భూములను ఆక్రమించుకొని, వాటిల్లో సేద్యం ప్రారంభం చేసినట్లు తెలుస్తున్నది.

ఈ వ్యవహారంలో తగిన చర్యలను తీసుకునే ముందు ఆసలు సంగతి ఏమిటో తెలుసుకోడానికి కాచార్‌జిల్లా డిప్యూటీ కమిషనర్ ప్రత్యక్ష పర్యవేక్షణం జరపడానికి నిశ్చయించుకున్నారు.

తూర్పు పాకిస్తాన్ అధికారులు లఫాశైల్ ప్రాంతంలోవున్న ఉన్నతిగ్రామం తమదని వాదిస్తూవస్తున్నారు. 1947లో వ్రాసుకున్న సరిహద్దుల తీర్మానపు పత్రాలలో పొరపాటున ఇది పాకిస్తాన్ వైపున వున్నట్లు ఉదహరించబడిందని, అయితే ఆతర్వాత ఆతప్పు గ్రహించబడటం, దిద్దుకోబడటంగూడా జరిగిందని, అయితే ఉన్నతి, లఫాశైల్ గ్రామాలకు ఎదురుగావున్న ప్రాంతం 2 మైళ్ల పొడుగునా, పాకిస్తాన్ కలిసిరాకపోవడంవల్ల, సరిహద్దులను గుర్తించుకొనడం పడలేదని అస్సాం ప్రభుత్వ ప్రతినిధి అంటున్నారు.

ఇప్పుడు పాకిస్తాన్ లఫాశైల్ ప్రాంతంలో భూములను ఆక్రమించుకోవడమేగాక, ఉన్నతి వైగూడా కన్నువేసి అక్రమంగా వ్యవహరిస్తున్నదనిగూడా ఈ ప్రతినిధి విశదంచేస్తున్నారు.

చవాన్, నందాలతో కాశ్మీరుప్రధాని చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 6: కాశ్మీరు ప్రధాని శ్రీ షాంసుద్దీన్ నేడు రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్, హోంయాంగ మంత్రి శ్రీ జి. ఎల్. నందాలను కలుసుకుని వారితో కాశ్మీర్‌కు సంబంధించిన వివిధ సమస్యలనుగూర్చి చర్చించారు.

శ్రీ షాంసుద్దీన్ కేంద్ర, ఆహార, వ్యవసాయ మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్, సహాయ ఆహార మంత్రి డా. రాం సుభాగ్‌సింగ్‌లతో కూడా చర్చలు జరిపారు.

ఉదయం లయన డా. జగజ్జీవన్‌రామ్, శ్రీ ఎస్. కె. పాటిల్, తదితర కాంగ్రెసు నాయకులను కలుసుకున్నారు.

కాశ్మీరు మాజీ ప్రధాని బక్షీ గులాం మహ్మద్ కూడా నేడు శ్రీ నందాను కలుసుకున్నారు.

పెకింగ్, నవంబర్ 5: పార్మోజానువని చైనాకో గత సంవత్సరంలో విమానాలమీదగాని, సముద్రమార్గం మీదుగాగాని దిగిన ఛాంగ్‌కైషేక్ సమన్యులలో 300 మందికి పైగా తాము పాతమార్పినట్లు చైనా ప్రభుత్వం ప్రకటించింది.

పండిత శ్రీ. గోపాలాచార్యులవారి
శ్రీ నామామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

జయంతి ట్యుటోరియల్ కాలేజి
నెం. 48, హారిస్‌రోడ్, పుదుపేటి, మద్రాసు-2.
Phone: 84773 :: Grams: "JAYCOLLEGE"
జయంతి కాలేజీలో జయం నిశ్చయం
గత సెషన్లలో అతులిత ఫలితం
అనేకమంది డిస్టింక్షనులతో ఉత్తీర్ణులు
మద్రాసు, ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయముల
ఉన్నత విద్యలో ఉత్తమ శిక్షణ.
ఈ కాలేజీ ప్రొఫెసర్లు -
అనేక సంవత్సరాల అనుభవంతో
ఆరితేరిన అధ్యాపకులు, మాటలు చేయనేల! ఈ విద్యాపీఠము
విద్యార్థుల కల్పకంబు - వినరా ఆంధ్రా!
ఈ క్రింది పరీక్షలకు చదివేవారికి సలక్షణమైన శిక్షణ:
(i) Pre-University (ii) B.A. (iii) B.Sc.
సకల యంత్రసాధన రసాయన సంపత్తిగల లేబొరేటరీ
స్వర్గధామాలతో సాటిగా సర్వ సౌకర్యాలుగల హాస్టలు
1964 సం॥ మార్చి పరీక్షలకు
క్లాసులు 11-11-63నుండి ప్రారంభం
"తామసించి చేయదగ దెట్టి కార్యంబు"
వెంటనే దరఖాస్తు పంపండి
25 నయాపైసలు పోస్టు టిక్కెట్లు పంపినవారికి కాలేజీని గూర్చిన సమగ్ర వివరములుగల ప్రాస్పెక్టస్ పంపబడును.
జయంతి లక్ష్మీనారాయణ, ఎం.ఏ., ప్రిన్సిపాల్.

ప్రశంస....
ఆమె ఫలహారములకు కానుక

...తన మిత్రులచేత గొప్పగా ప్ర

స్వర్ణనియంత్రణం అమలు సమస్యలు

వివిధ రాష్ట్రాల ఉన్నతోద్యోగుల చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 7: స్వర్ణనియంత్రణం అమలులో ఎన్నో చిక్కులు, స్వంతంగా బంగారపు పనిచేసుకునే వారికి గుర్తుపత్రాలు ఇవ్వటం, నియంత్రణంవల్ల వృత్తికోల్పోయిన వారికి వేరే జీవనాధారం చూపించటం మొదలైన సమస్యలు నిన్న ఇక్కడ జరిగిన ఉన్నతోద్యోగుల సమావేశంలో చర్చించబడినాయి.

14 రాష్ట్రాలనుంచీ 3 కేంద్రపరిపాలిత ప్రాంతాలనుంచీ వచ్చినవారు ఈ సమావేశంలో పాల్గొన్నారు. స్వంతవృత్తి చేసుకునే స్వర్ణకారులకుతాత్కాలికగుర్తుపత్రాలుత్వరితంగాఖరీదించవలసిందనీ, స్థిరమైన పత్రాలను వెన్నుదిమీద ఇవ్వవచ్చునని రాష్ట్రాలను కోరటమయింది. 1963 జనవరికి ముందు ఒక సంవత్సరం పైచిలుకు పాటు స్వంత వృత్తిలోవున్న స్వర్ణకారులకు ఈ పత్రాలు ఇస్తారు. ఎక్కడా పనిలో చేసినంతవరకూ ఇని వారికి ఇని ఇస్తూనే వుంటారు. దీర్ఘపరిపాలనచేసిన లెక్కలు వగైరా సులభమైనవిగా వుండటం ముఖ్యమని భావించబడింది.

రాష్ట్ర స్థాయిలోనూ, అవసరమయితే జిల్లా స్థాయిలోనూ స్వర్ణకారులకు ప్రాతినిధ్యంవుండే సంఘాలను వెలికొల్పాలని సిఫారసు చేయబడింది.

స్వర్ణ నియంత్రణంవల్ల వృత్తులు కోల్పోయిన వారికి వేరే జీవనాధారం చూపించే విషయంలో ఇంతవరకూ జరిగిన కృషిని సమీక్షించటమయింది. అటువంటి వారికి ఋణాలు వగైరా మంజూరుచేస్తూనే వుండాలనే అభిప్రాయం వెల్లడి అయింది. స్వంతంగా బంగారపు పని చేసుకోదలచిన వారికి గుర్తుపత్రాలు ఇవ్వాలనీ, వేరే పనిచేసుకోదలిచే వారికి ఇతర సహాయం చేయాలనీ భావించబడింది.

సమాజ సంక్షేమ కార్యక్రమాలు

పరిశీలనసంఘం ఏర్పాటు

కేంద్ర సంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, నవం 6. సమాజ సంక్షేమ వ్యవహారాల కేంద్రసంఘం తాత్కాలికంగా ప్రారంభించిన కార్యక్రమాలూ, తన సహాయం పొందిన కార్యక్రమాలూ ఏ విధంగా అమలు జరిగింది, ఫలితాలు ఎట్లా వున్నదీ పరిశీలించేందుకు ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేయటానికి నిశ్చయించింది.

సమాజ సంక్షేమ వ్యవహారాలలో ప్రవీణులైనవారు ఈ సంఘంలో వుంటారు. ఆ యా కార్యక్రమాలను కొనసాగించటము, విస్తృతపరచటము, లేదా మార్పులు చేయటము అవసరమా లేదా అన్నది ఆసంఘం ఆలోచిస్తుంది.

అవాధ కాలనీలను కిటుంబ పాతావరణలో పెంచి పెద్ద జేయటానికిగాను దేశంలో కొన్నిచోట్ల 'చాల గ్రామాల'ను ప్రయోగాత్మకంగా ప్రారంభించాలని కేంద్ర సంఘం సంకల్పించింది.

కుటుంబనియంత్రణ కార్యక్రమాలలో జాతీయబహుమతి ఈ ఏడాది మహారాష్ట్రానికి వచ్చింది. కుటుంబనియంత్రణబోర్డు 15-వ సమావేశం మద్రాసులో జరిగినప్పుడు కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ ఈ బహుమతిని మహారాష్ట్రమంత్రి శ్రీ ఎం. పి. చౌధురికి అందజేశారు.

విద్యుచ్ఛక్తి సరఫరా ధరావతులకు ఋణాలు

కొద్దికాలంలో నిబంధన రద్దు: తాడేపల్లిగూడెంలో మంత్రి ఎ. సి. వెల్లడి

తాడేపల్లిగూడెం, నవంబర్ 7:—విద్యుచ్ఛక్తి సరఫరాకుగాను ధరావతులు ప్రభుత్వానికి స్వచ్ఛందంగా ఋణము యిచ్చే పద్ధతి కొద్దికాలములో రద్దు చేయబడుతుందని రాష్ట్ర విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి చెప్పారు.

సోమవారనాడు ఇక్కడ తమకు జరిగిన పౌర సన్మానానికి సమాధానమిస్తూ, విద్యుచ్ఛక్తి సప్లై పనుల అమలుకు కొద్దికాలము ఆగవలసిందని తాడేపల్లిగూడెం పురపాలక సంఘాన్ని మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి కోరారు. విద్యుత్ సప్లై పనులు శీఘ్రముగా జరుపాలంటే మున్సిపాలిటీ ధరావతు కట్టవలసి వుంటుందని చెప్పారు.

ఆయన ఇంకా యిలా అన్నారు: పురపాలక సంఘాలకు హక్కులతోబాటు, నిర్వహించవలసిన బాధ్యతలూ వున్నవి. అధికారాన్ని జాతీయవాదులు (దేశనాయకులు) సూత్రగతం చేసుకోకుండా చూసేందుకు జస్టిస్ పార్టీ కొన్ని నిబంధనలను ప్రవేశపెట్టింది. స్థానిక (త్యము వచ్చి 16 నీడ్లు అయినా అవే నిబంధనలు అమలు జరుపబడుతున్నవి. ఇవ్వాడు ప్రభుత్వము స్థిరపడినదని గనుక, పురపాలక సంఘాలకు ఎక్కువ అధికారాలు యిస్తూ ప్రభుత్వము మార్పులను ప్రవేశపెడుతుంది. ఆయా పనులను వెంటనే అమలు జరిపే నిమిత్తము ఎక్కువ నిధులు ఖర్చుచేసే అధికారముకూడా పురపాలక సంఘాలకు ఇవ్వడము జరుగుతుంది. పన్నుల వసూలు, దురక్రమణల దొలగింపు పనులు మాత్రము మున్సిపల్ కమీషనర్‌కు వదిలివేయబడుతవి.

వెల్లూరు థర్మల్ కేంద్రము, హైదరాబాద్‌లో ట్రాన్స్‌ఫార్మర్ స్థాపనలకు సంబంధించిన పనులు, 30 మెగావాట్ల తుంగభద్ర పథకము పనులు వచ్చే సెప్టెంబర్ నాటికి పూర్తి అయితే, అప్పుడు విద్యుచ్ఛక్తికివున్న పత్తిడి చాలా తగ్గుతుంది.

పరిశ్రమల విషయంలోను, విద్యుచ్ఛక్తి విషయంలోను ఆంధ్ర ప్రదేశ్ ఇంకా వెనుకబడి వున్నది. విజ్ఞాపనలు ఎలాంటివి లేకుండా పౌర సన్మానపత్రాలు సమర్పించేరూపు పస్తుందని ఆశిస్తున్నాను."

పౌర సన్మానసభకు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడు (ఎం. ఎల్. ఎ.) అధ్యక్షత వహించారు. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ కోడె వెంకట్రావు పౌర సన్మాన పత్రాన్ని మంత్రికి సమర్పిస్తూ విద్యుచ్ఛక్తి సరఫరాకుగాను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా ఋణము యిచ్చే నిబంధనను సడలించవలసినదిగా విజ్ఞప్తి చేశారు. రు 30 వేల విలువకు విద్యుత్ సప్లై పనులు అమలు జరుపకుండా ఆపివేయబడి వున్నవన్నారు.

శ్రీ రామోనరం సంజీవయ్య పునాదిరాళ్లు వేసిన మురుగునీరాల పథకాలు నిష్ప్రయోజనమని తేలింది. మావాళ్లు పునాదిరాళ్లు వేశారు కాని లాభంలేదు, అని మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి తణుకులో తాలూకాకాంగ్రెసువారు సమర్పించిన విజ్ఞాపనపత్రానికి సమాధానమిస్తూ చెప్పారు. కొత్తుకు శిస్తు రెమిషన్ యిస్తే ఫలితమేమి, తోగడ సంజీవయ్య మంత్రి వర్గంవారు పునాదిరాళ్లువేసిన మైనర్ ఇరిగేషన్ పథకాల అమలును పూర్తిచేయాలని, నరదనీరారణకు శాశ్వత పథకం కావాలనీ తాలూకా కాంగ్రెసువారు వినతిపత్రంలో కోరారు.

'ఆంధ్ర మగర్స్' రిజర్వుడుప్రాంతం చెరుకు సప్లయిదార్లసంఘం 9 వ వార్షికోత్సవం సందర్భంగాజరిగిన బహిరంగసభలో మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ, బెల్లములకు నేడున్నధర శాశ్వతమైనది కాదని 'మొలాసెస్' పై నిర్బంధాలు తొలగిస్తే బెల్లంధర పుండదని గమనించాలనీ, బెల్లం చలయారుచేయడంలో పేదకతిపిండటము శిక్షార్హము, హానికరమనీ అన్నారు, శ్రీ చెక్కంటి సీతారామయ్య మంత్రికి స్వాగతంచెప్పారు. శ్రీ ముళ్లపూడి హరిచంద్రప్రసాద్ సభకు అధ్యక్షత వహించారు.

మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వెంట పార్లమెంటుసభ్యుడు శ్రీ దాట్ల బలరామరాజు, ఆసెంబ్లీ సభ్యులు శ్రీ ఈపూరు సుబ్బారావు అన్నారు.

పశుగ్రాసంగా ఉపయోగపడే పైర్లు

అపరాధ రుసుము రద్దు: మంత్రి శ్రీ ఎ. సి. వెల్లడి

మూరుపేరు, నవంబర్ 5: పశుగ్రాసంగా ఉపయోగపడే పైర్ల విషయంలో విధించిన అపరాధ రుసుమును రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడమైనదనీ, వేరుశనగ పైరు విషయంలో అపరాధ రుసుమును రద్దు చేసే విషయము రెవెన్యూ శాఖవారితో చర్చించడము జరుగుతున్నదనీ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు.

శ్రీ మల్లిడిరామిరెడ్డి నాయకత్వాన పెనుగొండ పంచాయితీ సమితి ప్రాంతం రైతులు సమర్పించిన విజ్ఞాపన పత్రానికి సమాధానమిస్తూ, రెండవ పంటకిచ్చే నీటిలో ఒక చుక్క కూడా వ్యర్థము కాకుండా చూస్తామని మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి చెప్పారు.

మాతనంగా నిర్మించిన, పెనుగొండ మార్కెటింగ్ సహకార సంఘం తాలూకు బెల్లం గిడ్డంగులకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. శ్రీ జవ్వాది లక్ష్మయ్య మంత్రికి స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ అల్లూరి బాపినీడు అధ్యక్షత వహించారు. మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, బాగా నిర్వహించబడే సంఘాలన్నిటికీ, అన్ని రంగాలన్నిటికి సహకారము విస్తరించబడుతుందన్నారు, శ్రీ జవ్వాది శ్రీ రంగనాయకులు వందన సమర్పణ చేశారు.

క్రీయుతులు దాట్ల బలరామరాజు, ఆసెం శేషారావు, ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్‌గార్లు మంత్రి వెంట ఉన్నారు.

హైస్కూళ్లలో విద్యార్థుల ప్రవేశానికి కొత్త జి. ఓ.

రాష్ట్ర ప్రైవేటు ప్రాథమికోపాధ్యాయుల ఆందోళన: 40 వేలమందికి నిరుద్యోగ భయం

తెనాలి, నవంబర్ 7: ప్రభుత్వంచే గుర్తించబడిన ప్రాథమిక పాఠశాలల్లో 5 వ తరగతివరకు చదివిన విద్యార్థులను, ప్రవేశ పరీక్షతో నిమిత్తంలేకుండా మాధ్యమికపాఠశాలల్లో ఒకటవఫారంలో చేర్చుకొనుటకు అనుమతిస్తూ ప్రభుత్వము జారీచేసిన ఉత్తర్వు 40 వేలకుపైగావున్న ప్రైవేటు ఉపాధ్యాయుల వృత్తినిపూర్తిగా తుడిచిపెడుతుంది. గాన సదరు ఉత్తర్వును ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకొని ప్రైవేటు ఉపాధ్యాయులకు న్యాయము కలుగజేయాలి, అని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు ప్రాథమికోపాధ్యాయ మహాసభ తీర్మానించింది.

గత ఆదివారం ఇక్కడ జరిగిన పై మహాసభకు డా. చంద్రమౌళి సత్యనారాయణ అధ్యక్షతవహించారు. రాష్ట్రసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ యడ్లపూడి లక్ష్మీనరసింహారావు లభికులకు స్వాగతం చెప్పారు.

తీర్మానంలో ఇంకా యిలా పేర్కొనబడినది: ఇప్పటికే 4 మాసములుగా ప్రైవేటు ఉపాధ్యాయులవద్ద భిక్షణపొందుతున్న 8 లక్షల మందికి, సదరు జి. ఓ. ను అమలుపరచడం వల్ల అన్యాయము జరుగును. కాబట్టి ఈ జి. ఓ. ను ఉపసంహరించుకో వలసినదిగా ప్రభుత్వాన్ని కోరుచున్నాము.

ప్రైవేటు ఉపాధ్యాయ వృత్తిలో వున్న 40 వేలమందికి స్వల్పకాలంపాటు భిక్షణనిచ్చి, వీరందరికి అర్హతలనుబట్టి గుర్తించబడిన ప్రాథమిక పాఠశాలలో ఉద్యోగావకాశాలు కల్పించి, దరిమిలా జి. ఓ. ను అమలుపరచ వలసిందిగా కోరుతున్నాము.

అయా విద్యాశాఖాధికారులచే ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఎలా విద్యాబోధన చేయుచున్నారో పరిశీలించి, ప్రైవేటు ఉపాధ్యాయుల బోధనపటిమను గుర్తించి లైసెన్సులు ఇవ్వవలసిందిగా అర్థిస్తున్నాము."

సభాధ్యక్షులు మాట్లాడుతూ, ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వువలన రాష్ట్రము మొత్తం మీద నిరుద్యోగులయ్యే 40 వేలమంది ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయ ఉద్యోగావకాశాలు కల్పించడం ప్రభుత్వానికి సాధ్యపడదనీ, ప్రజాప్రతినిధులద్వారా, పత్రికలద్వారా ప్రైవేటు ఉపాధ్యాయులు న్యాయమైన కోర్కెలకు ప్రయత్నించాలనీ అన్నారు. రాష్ట్రసంఘాధ్యక్షుడు శ్రీ అక్కపరపు వీరభద్రరావు మాట్లాడుతూ ప్రైవేటు ఉపాధ్యాయవ్యవస్థకు రెప్పుడుగుండుండా నిర్బంధ ప్రాథమిక విద్యాపథకాన్ని అమలు జరుపాలనీ, తలిదండ్రులు లేని యిష్టప్రకారం తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపలేని విధానమాత్రం పనికిరాదని అన్నారు. ప్రైవేటు ఉపాధ్యాయుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వదృష్టికి తెస్తానని శాసనసభ్యుడు శ్రీ ఈపూరు సుబ్బారావు అన్నారు.

తాలూకా హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ బి. వి. సుబ్బారావుశాస్త్రి మాట్లాడుతూ. ప్రస్తుతం ప్రభుత్వం తలపెట్టిన 'రిటార్డు షీటు పద్ధతి' వలన నిరుద్యోగులయ్యే ప్రైవేటు ప్రాథమికోపాధ్యాయులను గుర్తించి, ప్రాథమిక విద్యా వ్యవస్థలో తగినస్థానం కల్పించడం సముచితమన్నారు.

మున్సిపల్ హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ లక్కరాజు ముక్తేశ్వరరావు, తాలూకా హయ్యర్ సెకండరీ స్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎస్. కె. ఎవి. ప్రకాశరావు, మున్సిపల్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఎస్. సుభద్రగార్లు ఉపన్యసించారు. శ్రీ ఎర్రూ వెంకటరత్నం మాణిక్యాలరావు వందన సమర్పణ చేశారు.

(స్వ. వి.)

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street Madras-1. Editor S. Sambhu Prasad. 'Phone Madras 22244 & 21747 Hyderabad: 42703

జకర్తా, నవం 7: ఇండోనేషియా మొదటి మంత్రివర్గంలో సభ్యుడుజువాందాకర్తా విద్ జాజ వేడిచట మరణించారని ఇండోనేషియా ప్రభుత్వం ప్రకటించింది. వారి వయస్సు 52 సంవత్సరాలు.

మరో ఆరు సహకార నూలు మిల్లులకు లైసెన్సులు

కరీంనగర్ చేనేత మహాసభలో పరిశ్రమల మంత్రి ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 7: పరిశ్రమల మంత్రి డాక్టరు లక్ష్మీనరసయ్య మరో ఆరు సహకార నూలుమిల్లులకు లైసెన్సులు ఇవ్వడానికి నిర్ణయించారు. రెండు మిల్లులకు లైసెన్సులు ఇవ్వబడినవని అన్నారు.

గత సోమవారము కరీంనగర్ జిల్లా చేనేత మహాసభను ప్రారంభిస్తూ లక్షమును సాధించే నిమిత్తము ఆంధ్ర, తెలంగాణాప్రాంతాల ప్రతినిధులు ఒకరినొకరు అర్థము చేసుకొని వ్యవహరించడము అవసరమని మంత్రి చెప్పారు.

శ్రీ లక్ష్మీనరసయ్య ఇలా చెప్పారు. "చేనేతవారు, గీతవారు మరుఘటమందము శుభసూచకమైన విషయం. సహకారపంస్థలకు సహాయం చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యంకూడా. ఆంధ్రప్రదేశ్‌లో 4,50,000 మగ్గాలు వున్నాయి. 25 లక్షలమంది జీవనముకోసము వారిపై ఆధారపడివున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకొని ప్రభుత్వము వారు తృతీయ ప్రణాళికలో ఈపరిశ్రమకు రు 5.40 కోట్లు కేటాయించారు. అత్యవసరపరిస్థితి ఏర్పడిన ఫలితముగా అప్పనివరిగా కేటాయింపును తగ్గించవలసి వచ్చింది. ఈ సంవత్సరం రు 40 లక్షలు కేటాయించము. ఆమొత్తము చాలనందున అదనముగా రు 20 లక్షలు చేనేత పరిశ్రమకు కేటాయించబడింది."

జిల్లాపరిషత్ అధ్యక్షుని కోర్కెకు సమాధానముగా రు 10 లక్షలు వసూలుచేస్తే కరీంనగర్‌కు ఒక బిల్లును మంజూరుచేసే అవకాశము వున్నదని మంత్రి చెప్పారు.

ప్రభుత్వ రంగంలో వింక్సర్ల ఉత్పత్తి

డా॥ సుశీలానయ్యర్ సూచన: 'అన్నంలో సున్నం' ప్రమాదకరమని హెచ్చరిక

మదరాసు, నవంబరు 7: హోటలుయోపతి వైద్యంలో ముఖ్యంగా ఉపయోగించే టింక్చర్లు మద్యనిషేధాన్ని విఫలం చేయటానికి ఎక్కువగా వినియోగ మవుతున్నందువల్ల ఈ టింక్చర్లను ప్రభుత్వరంగంలో ఉత్పత్తి చేయాలని కేంద్ర ఆరోగ్య మండలి సిఫార్సు చేసిందని భారత ఆరోగ్యశాఖ మంత్రి డా॥ సుశీలానయ్యర్ యీ మధ్యాహ్నం యిక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మాట్లాడుతూ వెల్లడించారు.

టింక్చర్లలో ఆల్కహాల్, సూటికి 80-90 పాళ్ళవరకు కలుస్తుందనీ, కొన్ని ప్రత్యేకఔషధాలలో అది మాటికి నూరు వంతులుగూడా వుంటుందనీ ఆమె తెలిపారు. హోమియో పద్ధతి ధాన్యాన్ని ప్రభుత్వం పరిగణించటాన్ని గురించిన ఒక ప్రశ్నకు సమాధానంగా ఆరోగ్యమంత్రి పై విధంగా తెలిపారు ఒకవిధమైన టింక్చర్‌ను రద్దుచేయటానికి అయిదుదేశాలన్న ఆల్కహాలు అవసరమవుతుందన్నారు.

ఈ సందర్భంలో ఆమె ఆసవారిష్టాలను గూడా ప్రస్తావించారు: వాటిలో మామూలుగా 12 శాతంవరకు ఆల్కహాలు ఉంటుందనీ అలా రకమైన ఆయుర్వేద ఔషధాలన్నిటికీ 18 శాతం మించి ఆల్కహాలు అవసరం లేదని ప్రముఖ ఆయుర్వేదవైద్యుడు పండిత శివశర్మ సంయంగా తెలిపి ఉన్నారనీ గూడా మంత్రి చెప్పారు అన్ని వైద్యవిధానాలవల్ల మనకు పాడుభూతి ఉందన్నారు.

ఔషధ-డ్రగ్స్-పరిశ్రమకు సంబంధించిన సమస్యా బాధ్యతలు ఆరోగ్యశాఖకే వదలి వేయాలని డా. నయ్యర్ సూచించారు.

ఆరోగ్య పథకాలకు కేటాయింపులు

ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణను ఉపపరించి ఎంతో ప్రధానమైన యీ రంగానికి కేటాయింపులు తగ్గిపోతున్నాయన్నారు.

ఈ సంవత్సరంలో ఆమె, ఆమె యిద్దరి సోవియట్ యూనియన్ పర్యటనను గురించి ముచ్చటించారు. సోవియట్ బడ్జెట్‌లో 50 శాతం ఆరోగ్య పర్యటకు, కార్యక్రమాలకు కేటాయించడమవుతున్నదని ఆమె సదేశంలో రాష్ట్రస్థాయిలో 15 శాతము కేంద్రస్థాయిలో 10 శాతము మాత్రమే వినియోగమవుతున్నదని మంత్రి చెప్పారు.

పోషణను కురించిన ఒక ప్రశ్నకు జవాబిస్తూ యీ విషయంలో భారతదేశం చాలా వెనుకబడి ఉన్నదనీ, గర్భవతులకు, బడిపిల్లలకు బలవర్ధక ఆహారాన్ని యిప్పించటానికి యిప్పుడు కృషి జరుగుతున్నదనీ, క్రమంగా యితర వర్గాల ప్రజలను గూడా సరిఅయిన పోషణ అమలేటట్లు చర్యలు తీసుకుంటామనీ ఆమె చెప్పారు.

కేంద్రమంత్రి ఆశ్చర్యం

కొన్ని మదరాసు హోటళ్లు అన్నంలో సున్నం కలుపుతున్నాయన్న వార్తలపై కేంద్ర ఆరోగ్యమంత్రి ఆశ్చర్యం ప్రకటించారు. అన్నంలో సున్నంకలపటం ఆరోగ్యానికి హానికరమనీ, ఎముకలకు పుష్టి చేకూరుతుందనీ కొన్ని వర్గాలు చేసినవాదనను ఆమె బహు నిశితంగా ఖండించారు. మదరాసు పౌరులకు స్వచ్ఛమైన అన్నం లభించేటట్లు చూడవలసిన బాధ్యత కార్పొరేషన్ కమీషనరుమీదనీ, ఆరోగ్యశాఖాధికారి-హెల్త్ ఆఫీసర్-మీద ఉన్నదని ఆమె స్పష్టంచేశారు. ఈ సందర్భంలో ఆహార కల్తీ నిరోధకచట్టాన్ని ప్రస్తావించి ఆహార కల్తీవారికు ఖైదుశిక్షపడేటట్లు, చట్టాన్ని సవరణ రానున్నదని డా. నయ్యర్ తెలిపారు. ఆరోగ్య విషయాన్ని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల సమష్టిజాబితాలో చేర్చే విషయమై కృషి జరుగుతుందన్నారు.

ప్రతాప్‌సాగర్ అణు విద్యుత్ ప్రాజెక్టు

మంతనాలకు కెనెడాకు డా॥ భాభా ప్రయాణం

న్యూఢిల్లీ, నవంబరు 6: రాజస్థాన్‌లోని రాణా ప్రతాప్‌సాగర్ అణు విద్యుత్ ప్రాజెక్టు విషయమై కెనెడా ప్రభుత్వంతో సంప్రతింపులను పూర్తి చేసుకోవటానికి అణు విద్యుత్ సంఘాధ్యక్షుడు డా. హెచ్. జె. భాభా ఈ వారం అట్టావాకు వెళ్తున్నారు.

మంత్రిమండలి కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. ఖేరా కూడా ఈ చర్చల్లో పాల్గొనటానికి కెనెడా వెళ్తారు. పీ రుభయులు అట్టావాను నవంబరు 10 వ తేదీనాటికి చేరుకుంటారని భావిస్తున్నారు.

భారత్‌లోని కెనెడా హైకమీషనరు కూడా ఈ చర్చల్లో పాల్గొనవచ్చును.

ఎండుగకు ఎసంధైన విందు
పండుగకు పసందైన విందు

సరికొత్తగా వచ్చినవి
* కలర్ బెరిబిడ్ సూటింగులు * బంటీప్రింట్ ప్రింటెడ్ పూర్తి బాయిల్ పీరలు
* అపిరిన పీరలు * ప్రింటెడ్ పారాచూట్ లాన్ * వాష్ & వేర్ ప్రింటెడ్ ట్రెస్ ఉడుపులు
సరికొత్త నమూనాల్లో
* ముడి ప్రత్తి పీరలు
దీపావళికై, నవంబరు 10 ఆదివారములో మీరా షాపు తెరచివుండును

coll-cloth కాలికాట్ క్లాత్ మూన్ బిల్డింగ్స్, 175/1 మౌంట్ రోడ్ మద్రాస్-2

మీ కేశముల సహజ సౌందర్యము కనపడేలా చేయుటకు
కాల్గేట్
పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్ ఉపయోగించండి

మీరు ఏ విధముగా తలదువ్వుకొన్నా, ఒత్తుగా మరియు ఎక్కువ అందముగా కేశముల పెరుగుదలకు కాల్గేట్ కేస్టర్ హెయిర్ ఆయిల్‌తో రోజూ మర్దనము చేయుట ఎంతో ముఖ్యము!

స్నానమునకు ముందు కాల్గేట్ కేస్టర్ హెయిర్ ఆయిల్‌తో రోజూ తంకి మరియు కేశములకు క్రమము తప్పకుండా మర్దనము చేయడము అనేవారి కుటుంబములో నేడు పరిపాటి అయింది. ఈ కేశతైలపు పనితీరు అత్యుత్తమైనది, పొడుగైన పెరుగుదల, కేశములు విరిగిగలతుతూ రోజున చేకూర్చుటను చూచుటలో మీ ఆనందమునకు అవధులు ఉండవు.

కాల్గేట్‌తో కనపడే మీ కేశముల సహజ సౌందర్యమును అందరూ పెచ్చుకొంటారు.

దాని మనోరంజకమైన పరిమళము మీ కుటుంబములో అందరికీ నచ్చుతుంది.

కాల్గేట్
పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్

నేడే విడుదలయింది!

ఎస్&పి. ఫిలింస్ సమర్పించు
శ్రీ పాండురంగ ప్రొడక్షన్స్ వారి
తల్లి కోడలు
తెలుగు
దర్శకత్వం— I. ప్రకాశ రావు
నిర్మాత: శాస్త్రి ఆకెళ్ళ B.Sc[Hons] B.L.